


కరీంనగర్ వార్త



సోమవారం 24, అక్టోబర్ 2022 16 పేజీలు

## ఆనందోత్సవాలతో నేడు దీపావళి పర్వదినం



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ఆనందోత్సాహంతో జాతి, కుల, మత, వం భేదాలకు అతితంగా సమైక్యంగా జరుపుకునే పండుగే దీవ్య దీప్తుల పండుగ దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళి జరుపుకున్నారని రామాయణం చెపుతోంది. చీకటిని పారదోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. దీప మాళికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పళ్ళు దివ్య దీపావళి సోయగాలు 2 లో.. పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్దశి, దీన్ని నరక చతుర్ధశిగా జరుపుకుంటారు.

## వల్లాల క్రిష్ణహరికి జాతీయ అవార్డు



16లో...




## రామగుండం టిఆర్ఎస్ రేసులో ఆశావాహులు




2 లో..

### కీలకం కానున్న నలుగురి పోటీ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో అధికార టిఆర్ఎస్ పార్టీల ఎమ్మెల్యే టిక్కెట్ ఆశిస్తున్న నాయకుల సంఖ్య నలుగురికి చేరింది. 2009 సంవత్సరానికి ముందు మేడారం అసెంబ్లీ (ఎస్సీ) రిజర్వుడుగా ఉండేది. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజనలో మేడారం నుంచి విడిపోం రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం (జనరల్)గా ఏర్పడింది. ఆ తర్వాతరెండు పర్యాయాలు వరుసగా సొమారపు సత్యనారాయణ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు 2018 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికలలో కోరుకంటి చందర్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా సింహ గుర్తుతో పోటీ చేసి విజయం సాధించాడు. ఈ సారి జరిగే ఎన్నికలలో రామగుండం అత్యంత కీలకం కానుంది.




## కిషన్‌రావుపేట వద్ద ప్రమాదం

**- ధర్మపురిలో విషాదం - ప్రమాదంలో ముగ్గురు మృతి**



**ధర్మపురి, ప్రభాతవార్త :** వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట వద్ద రాష్ట్ర రహదారిపై ఆదివారం జరిగిన ఆటో ప్రమాదంలో ధర్మపురిలో నివాసం ఉంటున్న ముగ్గురు మృతిచెందగా, ధర్మపురిలో విషాదం చోటుచేసుకుంది.

2లో...

## క్రీడలలో గెలుపు ఓటములు సహజం

**జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**

**కొడిమ్యాల,ప్రభాతవార్త :** క్రీడలలో గెలుపు ఓటములు సహజమని విద్యార్థులు క్రీడల్లో రాణించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి అన్నారు. కొడిమ్యాల మండల కేంద్రంలోని రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ముఖ్య అతిథిగా ఆదివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు నిర్వహించిన వారికి అభినందనలు తెలిపారు.



16లో...






# తెగుళ్ల వ్యాధితో విలవిల

మొదటి పేజీ తరువాయి...



గతంలో ప్రతి ఎకరాకు పత్తి 10 క్వింటాళ్ల నుంచి 15 క్వింటాళ్లు దిగుబడులు వచ్చేవి. కానీ ఇప్పుడా పరిస్థితి కనిపించకపోవడంతో రైతు కంట నీరు కనిపిస్తుంది. అంతేకాకుండా ఈ సారి ఎరువుల కొరత తీవ్రంగా ఉండడం, సహకార పరపతి సంఘాల్లో ఎరువులు అందుబాటులో లేవు. గత్యంతరం లేక రైతులు ఒక్కో ఎరువు బస్తాకు రూ. 50లు అదనంగా చెల్లించి, వ్యాపారుల నుంచి కొనుగోలు చేసి, పత్తి పంటలు సాగు చేశారు. ఇదే అదునుగా భావించిన ఎరువుల వ్యాపారులు రైతుల నుంచి ముందే మాట తీసుకోని, పత్తి పంట తమకే విక్రయించాలనే ఒప్పందాన్ని చేసుకున్నారు. గత యేడాది కంటే పెట్టుబడులు పెరగడంతో కూలీల కొరత, కలుపు, తీయడానికి అధికంగా ఖర్చులు రైతులు భరించారు. ఈ సీజన్‌లో అనుకున్న దిగుబడులు రాకపోవడంతో పెట్టుబడులు మీదపడే ప్రమాదం ఉందనీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎర్ర,నల్ల నేలలో కూడా పత్తి పంటలు అనుకుంతగా దిగుబడులు సాధించలేని పరిస్థితి కనిపిస్తుంది. వారం రోజులుగా పత్తి ఎరివేత పనులు ప్రారంభించిన రైతులు చెట్టుకు కాయలు తక్కువగా ఉండడంతో మరో రెండు, మూడు సార్లు ఎరేపరిస్థితి కూడా కనిపించడం లేదని వాపోతున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో పత్తి పంట 54,500 ఎకరాల్లో సాగు చేయగా, వరి పంట 1,78 ఎకరాల్లో సాగు చేశారు. కోనరావుపేట మండలంలో 5 వేల 442 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. ఎరిన కొద్ది పత్తి పంటను కొనుగోలు చేసేందుకు ఇప్పటే వ్యాపారులు గ్రామాల్లో రైతులను మభ్యపెట్టి కొనుగోలు చేస్తున్నారు. క్వింటాళుకు రూ. 7 వేల చొప్పున వ్యాపారులు పత్తిని కంటాకు తరలిస్తున్నారు. ఇంకా సీసీఐ కొనుగోలు ప్రారంభించకపోవడం, పెట్టుబడుల కోసం రైతులు చేసిన అప్పుల వాళ్లు అగకపోవడంతో వ్యాపారులకు పత్తిని విక్రయించేందుకు రైతులు మొగ్గుచూపుతున్నారు. ఈ సారి మాత్రం పత్తి రైతులకు దిగుబడుల రాక దిగాలు పడే పరిస్థితి నెలకొందని, వానలు, తెగుళ్లతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పీఠం రేసులో ఆశావాహులు

మొదటి పేజీ తరువాయి...




దీంతో ఆశావాహులు జమ్మికుంట మార్కెట్ కమిటి పీఠానికి రోజు రోజుకు పోటి పెరుగుతోంది. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే తర్వాత ద్వితీయ శ్రేణీ నాయకుడిగా స్థానం జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పదవి చేపట్టనున్న వారికే ఉంటుందని నాయకుల్లో అభిప్రాయం ఉంది. దీంతో ఆశావాహులంతా మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ వద్దకు నాయకులు క్యూ కడుతున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016లో బిసి జనరల్ రిజర్వేషన్ రావడంతో పింగిళి రమేష్ పదవి దక్కించుకున్నాడు. తర్వాత వరుసగా బిసి మహిళ కోటాలో పొనగంటి శారద, ఓసి జనరల్‌లో వాల బాలకిషన్ రావు, చైర్మన్లుగా కొనసాగారు. ప్రస్తుతం ఎస్సీ మహిళకు కేటాయించడంతో పోటీదారుల సంఖ్య పెరుగుతూనే ఉంది. దళిత రత్న అవార్డు గ్రహీత ప్రముఖ కళాకారుడు గిన్నిస్ బుక్ రికార్డ్ గ్రహీత, జాతీయ క్రీడాకారుడు సామాజిక కార్యకర్త అంబాల ప్రభాకర్ (ప్రభు) సతీమణి అంబాల లత, మాజీ మున్సిపల్ చైర్మన్ పొడేటి రామస్వామి సతీమణి మార్కెట్ చైర్మన్ పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అనుచరుడు మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్ తన సతీమణి కోసం అధిష్టానం వద్ద పైరవీలు చేస్తున్నారు. జడ్‌పిటిసి శ్రీరామ్ శ్యాం అనుచరుడు అయిన మైస మహేందర్ సైతం మంత్రి వద్ద తమ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకునే పనిలో పలుకు బడిని ఉపయోగిస్తున్నారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు 1వ వార్డు కౌన్సిలర్ మారపల్లి బిక్షపతి తన సతీమణి కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

**అధిష్టానం ఆశీస్సులు ఎవరికి దక్కనుందో..:** ప్రస్తుత ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బిజెపిలో ఉండటంతో అధికార పార్టీలో బలమైన నాయకుడికి పదవి కట్టబెట్టే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తుంది. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యదవ్ టిఆర్ఎస్ హుజురాబాద్ నియోజకవర్గానికి టిఆర్ఎస్ పార్టీకి పెద్దదిక్కుగా ఉన్నారు. జిల్లా మంత్రి గంగుల, హరీష్ రావు, వినోద్ కుమార్‌ల వద్దకు వెళ్ళి ఆశావాహులు జోరుగా పైరవీలు చేసుకుంటున్నారు. ఏది ఏమైనా ఈసారి బలమైన నాయకుడిని చైర్మన్‌గా కూర్చుండబెట్టి, జమ్మికుంట రాజకీయాల్లో అధికార పార్టీ మైలేజీని పెంచే వ్యక్తికి జమ్మికుంట మార్కెట్‌కు అప్పగించే విధంగా పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. అలాగే ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దల ఆశీస్సులతో రాజకీయ నాయకులకి పట్టం కట్టిన అధికార పార్టీలు గత విధానాలకు భిన్నంగా రైతుల కష్టానష్టాలు తెలిసిన రైతుల నుండి అనుభవం కలిగిన వారికి మార్కెట్ చైర్మన్ గిరి కష్టపడితే మార్కెట్ అభివృద్ధి మరింత ముందుకు పోతుందని పలువురు రైతులు వారి అభిప్రాయాలను పంచుకుంటున్నారు. మార్కెట్ పాలకవర్గం పెంపు జమ్మికుంట మార్కెట్ కమిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ కలుపుకొని 14 మంది డైరెక్టర్‌గా మార్కెట్ కమిటిని నియమించేవారు. కానీ 2022లో ఏర్పడబోయే మార్కెట్ కమిటీలో అదనంగా నలుగురు డైరెక్టర్లకు పాలకవర్గంలో చోటు కల్పించడంతో డైరెక్టర్ల సంఖ్య పెరిగి పరిపాలన సులువు అవుతుందని అలాగే డైరెక్టర్లుగా కొనసాగేందుకు కూడా ఆశావాహులు తీవ్రంగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. తీవ్ర పోటి మధ్య మార్కెట్ చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందోనని అధికార పార్టీ నేతలతో పాటు ప్రజలలో కూడా ఆసక్తి నెలకొంది.

# ఏకరూపం రెండవ జత బహుదూరం..!

మొదటి పేజీ తరువాయి...

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 514 ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం విద్యార్థుల సంఖ్య 48,886 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు ఆగస్టు మొదటి వారంలో ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. మొదటి విడత ఏకరూప దుస్తుల పంపిణీ సిరిసిల్ల జడ్పీహెచ్‌ఎస్ స్కూల్లో 6వ తరగతి ఏ సెక్షన్‌లో 36 మంది విద్యార్థులు ఉన్నారు. మంగ పిల్లలకు విద్యార్థులకు మొదటి ఏకరూప జతలో ఒక షర్టు మాత్రమే ఇచ్చారు. మిగతా ప్యాంటు ఇంతవరకు అందలేదు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఏ విధంగా పంపిణీ జరిగిందో అర్థం అవుతుంది. తంగళపల్లి మండలంలో 8 స్కూల్లో, సిరిసిల్లలో 11 స్కూల్లో ఇంకా దుస్తులు రెండో విడత పంపిణీ కాలేదని అధికారులు చెబుతున్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో రెండవ జత యూనిఫామ్ అందలేదు. ఎల్లారెడ్డిపేట మండలం మొత్తం దర్జీల వద్ద రెండవ జత యూనిఫాంలు ఉన్నాయని పండుగ తర్వాతే పంపిణీ జరుగుతుందని అధికారులు తెలిపారు. పాఠశాలలు పున: ప్రారంభ సమయానికే అందాల్సిన దుస్తుల పంపిణీలో జాప్యం జరిగింది. జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలలో ఇప్పటి వరకు పలుచోట్ల దుస్తుల పంపిణీ పూర్తి స్థాయిలో జరగలేదని వార్త శనివారం జరిపిన పరిశీలనలో వెల్లడయింది. కుసుమ రామయ్య జిల్లా ఉన్నత పాఠశాల, సిరిసిల్ల: ఈ చిత్రంలో కనిపిస్తున్న సిరిసిల్ల జడ్పీహెచ్‌ఎస్ స్కూల్లో ఉన్నత పాఠశాల 6వ తరగతి విద్యార్థులు బాలురకు ఏకరూప మొదటి జత దుస్తుల్లో ఒక షర్టు మాత్రమే ఇచ్చారు. ప్యాంటు ఇంకా ఇవ్వలేదు. రెండో విడత ఈ పండుగ తర్వాతే పంపిణీ చేసే అవకాశం ఉంది. జిల్లా విద్యాశాఖ అధికారులు చెప్పే లెక్కలు ఒకరకంగా క్షేత్రస్థాయిలో పంపిణీ ఒకరకంగా ఉంటుంది.

**ఛార్జీలపై దర్జీల అసంతృప్తి:** పాఠశాల బాలబాలికల దుస్తుల తయారీలో ఒక్కో జతకు కేవలం రూ.50 రూపాయలు చెల్లించడం అవి కూడా ఆలస్యంగా అందడం వల్ల దుస్తులు కుట్టిన దర్జీలో అసంతృప్తి నెలకొంది. వస్త్రాన్ని మాత్రమే సరఫరా చేసి వాటిని కుట్టించే బాధ్యతలను ప్రధానోపాధ్యాయులపై పెట్టకుండా విద్యార్థులకు అనువుగా ఉండే సైజుల్లో కుట్టించాలని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

**దుసుత్ల తయారీలో జాప్యం..:** దుస్తుల తయారీకి ప్రభుత్వం అందించిన వస్త్రాన్ని ప్రధానోపాధ్యాయులు దర్జీలకు ఇవ్వగా వాటిని కుట్టడంలో జాప్యం జరిగి పలు పాఠశాలలో రెండో జత దుస్తులు ఇప్పటి వరకు పంపిణీ కాలేదు. కొన్నిచోట్ల 50 శాతం పంపిణీ అయ్యాయి. మరికొన్ని చోట్ల మొదటిసారి కూడా పూర్తిస్థాయిలో కాలేదు. దీంతో కరోనాకు ముందు విద్యా సంవత్సరాల్లో పంపిణీ చేసిన దుస్తులే విద్యార్థులు ధరిస్తున్న పరిస్థితి కూడా కనిపించింది.

**దీపావళి పండుగ తర్వాత 100 శాతం పూర్తవుతుంది..:** జిల్లాలో మొదటి జత దుస్తులు పంపిణీ జరిగింది. కొందరు దర్జీలు సకాలంలో కుట్టలేకపోతే వేరే వారికి ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఇక రెండో జత దుస్తుల పంపిణీ జిల్లా వ్యాప్తంగా 100 శాతం దీపావళి పండుగ తర్వాత జిల్లా మొత్తం పూర్తవుతుందని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ తెలిపారు.

## ఆయిల్‌ఫామ్ రాబడి వివరాలను
# రైతులకు వివరించాలి

మొదటి పేజీ తరువాయి...



**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీసత్యనారాయణ**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ఆయిల్‌ఫామ్ సాగుద్వారా వచ్చే రాబడి వివరాలను సంపూర్ణంగా వివరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీతసత్యనారాయణ తెలిపారు. శనివారం సుల్తానాబాద్ మండలం రెబ్బల్‌దేవ్‌పల్లి గ్రామంలో పర్యటించి ఆయిల్‌ఫామ్ నర్సరీని పరిశీలించి అనంతరం సంభందిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి విశేష కృషి చేస్తుందని, ఆయిల్‌ఫామ్ సాగు ఎంతో లాభదాయకమని, రైతులు ప్రత్యామ్నాయ పంటకింద ఆయిల్‌ఫామ్ సాగు చేయాలన్నారు. జిల్లాలోని ముత్తారం, మంథని, ధర్మారం, ఎలిగేడు, పాలకుర్తి, కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్, ఓదెల మండలాల్లో ఆయిల్‌ఫామ్ సాగుకు అనుకూలత ఉందని, ఈ 8మండలాల్లోని క్లస్టర్ల పరిధిలో వ్యవసాయ విస్తరణ అధికారులు పంటకోత సమయంలో ఆయిల్‌ఫామ్ సాగుపై సంపూర్ణ సమాచారంతో రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. ఆయిల్‌ఫామ్ సాగుకు అంతర్‌పంటగా వరి మినహాయించి మొక్కజొన్న, అరటి, పసుపు, మిరప, పొద్దుతిరుగుడు, నువ్వులు, వేరుశనగ, పెసర్లు, మినుము, అలసంద, పూలు, కూరగాయలు వంటి పంటలు సాగు చేయవచ్చనే అంశాన్ని రైతులకు స్పష్టంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు పంపిణీ చేసేందుకు అవసరమైన ఆయిల్‌ఫామ్ మొక్కలు సిద్ధంగా ఉన్నాయని, ఆసక్తి గల రైతులు డీడీ చెల్లించిన వెంటనే డ్రిప్ పనులు, మొక్కల పంపిణీ పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రైతులను గుర్తించి క్లస్టర్ పరిధిలో ఆయిల్‌ఫామ్ సాగు అధికంగా జరిగేలా కృషి చేయాలని, వీటి వల్ల కలిగే లాభాలను స్పష్టంగా వివరిస్తే అధికసంఖ్యలో రైతులు ముందుకు వస్తారని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయిల్‌ఫామ్ సాగుకు 213రూపాయల విలువగల మొక్కను ప్రభుత్వం 193రూపాయల సబ్సిడీతో కేవలం 20రూపాయలకు అందిస్తుందని, అంతేకాకుండా ప్రతి సంవత్సరం రూ.4,200చొప్పున నాలుగు సంవత్సరాలకు 16వేల 800రూపాయలు అంతర పంటకు అందించడం జరుగుతుందని తెలిపారు. డ్రిప్‌కు 12.5ఎకరాలకు ఎస్సీ, ఎస్టీలకు 100శాతం, బీసీలకు 90శాతం, ఓసీలకు 5ఎకరాల లోపు 90శాతం, 5ఎకరాలు దాటితే 80శాతం డ్రిప్ సబ్సిడి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆయిల్‌ఫామ్ సాగుకోసం ఎకరానికి ప్రభుత్వం అందించే సబ్సిడి, అంతర్ పంటలకు ప్రభుత్వ సహాయం అంతర్ పంటల ద్వారా వచ్చే ఆదాయం, 4వ సంవత్సరం నుంచి వచ్చే ఆయిల్‌ఫామ్ ఆదాయం వివరాలతో కూడాన కలపత్రాలను తయారు చేసి విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, పెద్దపల్లి హార్టికల్చర్ అధికారులు ఏ.జ్యోతి, శ్రీకాంత్, ఏడీఏలు కాంతరావు, మొరలి, శ్రీనాథ్, తిరుమల, ఆయిల్ కెమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ కేశుకళ్యాణ్కర్, కెవికె.ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఏ.శ్రీనివాస్, సైంటిస్ట్ ఆర్.వినాయక్, సర్పంచ్ ఆర్నకొండ రాజు, ఏఓలు, ఏఈఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దు

**మహబూబాబాద్, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**

రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో పత్తి కొనుగోలుపై సమావేశం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి పంట దిగుబడి అంచనా మేరకు కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, జిల్లాలో వానాకాలం 2022-23 సీజన్‌లో 91.385 ఎకరాలలో పత్తిపంట సాగుచేసినట్లు ఇందులో 71 లక్షల 31 వేల 80 క్వింటాళ్ల పంట దిగుబడి అంచనా ఉందని తెలిపారు. 8 శాతం తేమ కలిగిన పత్తికి క్వింటాకు 6,380 రూపాయలు కనీస మద్దతు ధర లభిస్తుందని, రైతులు నాణ్యత కలిగిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా చూడాలని, పత్తి కేంద్రాల వద్ద రవాణాకు వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అధికారులు వెంకట్‌రెడ్డి, ఉమా మహేశ్వర్ రావు, లక్ష్మినారాయణ, రమేష్ రాథోడ్, నాగేశ్వరకరావు, విజయ్ కుమార్, రమణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు శాంత, ఉమ, మార్కెట్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## వేర్వేరు కేసుల్లో ఇద్దరు అరెస్ట్

తిమ్మాపూర్,(ప్రభాతవార్త :



రెండు వేర్వేరు కేసుల్లో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎల్ఎండీఎస్ఐ ప్రమోద్ రెడ్డి తెలిపారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన ఐలవేణి శ్రీనివాస్ నర్సింగాపూర్ లోని తమ అత్తగారి ఇల్లుపై కిరోసిన్ పోసి నిప్పు అంటించగా కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు. అలాగే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామానికి చెందిన పిట్టల రజనీకాంత్ నుస్తులాపూర్ కు చెందిన తన భార్యపై దాడి చేయడంతో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



తిమ్మాపూర్ మండలంలోని గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నబోయిన రవి అన్నారు. ఖరీఫ్ సీజన్ లో పండించిన వరి పంట కోతలు ప్రారంభమయి 15రోజులు గడిచిన ఇప్పటివరకు గ్రామాల్లో రైతులు ఆవేదన చెందుతున్నారు అని అన్నారు. వాతావరణం సహకరించక భారీగా కురుస్తున్న వర్షాలకు రైతులు భయపడి క్వింటాల్ 1500రూపాయలకు దళారులకు అమ్ముకొని నష్టపోతున్నారు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంకు మునుగోడు ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ రైతులపై లేకపోవడం దారుణమన్నారు. స్థానిక ఎమ్మెల్యే రైతుల సమస్యలు పట్టించుకోకుండా మునుగోడు లో అభివృద్ధి చెస్తాం అని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం అని హెచ్చరించారు.

## ఘనంగా జాన్సన్ గ్లోబల్, కోరా హైస్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:




స్థానిక వావిలపల్లి, విద్యానగర్‌లోని జాన్సన్ గ్లోబల్, కోరా హైస్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉట్కూరి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.... దీపావళి భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు, వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్యదీప్తులు దీపావళి అని అన్నారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి, నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురణాలు చెబుతున్నాయని అన్నారు. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా ఆయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు కూడా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోందని అన్నారు. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారని అన్నారు. దీప మహిళికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, ఆనంద కోలహాలంతో పండుగ ప్రతి యేటా అశ్వయుజ అమావాస్య రోజున వస్తుందని తెలిపారు. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్ధశి, దీన్ని నరక చతుర్ధశిగా జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్ధిని, విద్యార్థులు టపాసులు కాలుస్తూ ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఉట్కూరి మహిపాల్ రెడ్డి, బాలుర క్యాంపస్ ప్రిన్సిపాల్ ఎం.వి. వరప్రసాద్, బాలికల క్యాంపస్ ప్రిన్సిపాల్ కె. రాంరెడ్డి, డైరెక్టర్ సింహాచలం, హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

## ఇసుక రవాణాతో దుకాణదారులకు తీవ్ర ఇబ్బందులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



నిత్యం ఇసుక ట్రాక్టర్లు, లారీలు వేలాదిగా తరలి వెళ్లడంతో మున్సిపల్ పరిధిలోని స్థానిక అంబేడ్కర్ చౌరస్తా నుండి తాహసీల్దార్ కార్యాలయం వరకు ఉన్న ఆర్ అండ్ బి కాలేజ్ హాస్పిటల్ షెట్టర్స్ లోనే దుకాణదారులు అందరం దుమ్ము, ధూళి, ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమకు వ్యాపార పరంగా కూడా గిరాకీలు ఉండటం లేదని, వ్యాపారస్తులు మున్సిపల్ కమీషనర్ కొంద్ర నరసింహకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించే విధంగాకృషి చేస్తానన్నారు.

## ఎంవిటిసిలో ఘనంగా 53వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి స్థాయి 53వ రక్షణ పక్షోత్సవాలు ఎంవిటిసిలో అత్యంత ఘనంగా ఘనంగా శనివారం నిర్వహించారు. రక్షణ పక్షోత్సవాలకు రక్షణ కమిటీ కన్వీనర్, జీఎం బిడి కార్పొరేట్ జి.రామ్ చందర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం బిడి కార్పొరేట్, కన్వీనర్ జి.రామ్‌చందర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్క ఉద్యోగి తూచా తప్పకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని తెలిపారు. అనంతరం రక్షణపై ఉద్యోగుల ప్రదర్శించిన నాటిక, పాటలు ఆహుతులను అలరించాయి. ఉద్యోగులతో కలిసి ఈ సందర్భంగా అతిథులు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం, ఎంవిటిసి ఏజంట్ ఎస్.సాంబయ్య, రక్షణ కమిటీ మెంబర్స్ బివిఎన్ఎస్‌ప్రసాద్, ఎం.రాజ్‌కుమార్, ఎంవిటిసి మెనేజర్ రంగారెడ్డి, డిజిఎం హంటీ నాగరాజు, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ మురళీక్రిష్ణ, హెడ్ ఓవర్ మెన్ నాగెల్లి సాంబయ్య తదితరులున్నారు.

## నూతన కమిటి నియామకం

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:





వైఎస్సార్ తెలంగాణ పార్టీ కరీంనగర్ కో ఆర్డినేటర్ వరాల శ్రీనివాస్ శనివారం బొమ్మకల్ గ్రామ నూతన కమిటిని ప్రకటించారు. ఈ సందర్భంగా వరాల శ్రీనివాస్ మాట్లాడుతూ... వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వచ్చే నెల ఆఖరికి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో అడుగుపెట్టనున్న సందర్భంగా పార్టీని బలోపేతం చేసి కరీంనగర్ నియోజకవర్గంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొమ్మకల్ గ్రామ కమిటిని ప్రకటించారు. గ్రామ శాఖ అధ్యక్షులు తంగళ్ళపల్లి గంగరాజు, ప్రధాన కార్యదర్శి పురుమల్ల దశరథం, కార్యదర్శి అమ్ముల శంకరయ్య, కోశాధికారి నేరేళ్ళ రాజమల్లు, మహిళా అధ్యక్షులు తోట సరోజ, బిసి సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు గసికంటి రాజు, మైనార్టీ అధ్యక్షులు ఎండి. గౌస్, విద్యార్ధి విభాగం అధ్యక్షులు సింగారవేణి ఒమేష్, యువజన విభాగం అధ్యక్షులు వలబోజు వేణుగోపాల చారి, కార్మిక విభాగం అధ్యక్షులు పోగుల రవి, రైతు విభాగం అధ్యక్షులు బుదిరెడ్డి రాజేశ్వరి, కార్యవర్గ సభ్యులు జన్నె మొగిళి, గాలిపల్లి అశోక్, సంతోష్‌లు ఎన్నికయ్యారు.

# నేరాలు-దారుణాలు

## అత్యవసర సమయంలో అరుదైన ఓ నెగిటివ్ రక్తాన్ని దానం చేసిన వినయ్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న భూమేష్ అను వ్యక్తికి చికిత్స నిమిత్తం సురక్ష హాస్పిటల్ చేరగా ఓ నెగిటివ్ రక్తం ఎక్కించాలని డాక్టర్ తెలుపగా పెషెంట్ సభ్యులు డోనర్ కోసం వెతుకుతున్న సమయంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఉదయ్ కుమార్‌ని సంప్రదించగా నడికుడ గ్రామానికి చెందిన తలారి వినయ్‌కి ఫోన్ చేయగానే స్పందించి వెంటనే మెట్‌పల్లిలో బ్లడ్ బ్యాంక్‌కి వెళ్ళి రక్తదానం చేశాడు. కాగా వినయ్‌కి కుటుంబ సభ్యులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి తల్లి జ్ఞాపకార్థం ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన బుద్దుల రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయంగా మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన కనుక సంజీవ్ ఓ దినపత్రిక రిపోర్టర్ తన తల్లి కనుక గంగు జ్ఞాపకార్థం కొంత నగదును శనివారం ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ పుట్టినరోజులు, పెళ్లిరోజులు వంటి వేడుకలకు విలాసంగా డబ్బులు ఖర్చు పెడతారాని అలా ఖర్చు పెట్టకుండా ఇలా దీనస్థితిలో ఉన్న పేదలకు ఆర్థిక సాయంగా అందజేస్తే ఎంతో పుణ్యం అభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ టిడబ్ల్యుజె-143 యూనియన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, పెద్దిరెడ్డి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ కుటుంబానికి మెట్‌పల్లి సర్పంచ్‌ల ఫోరం ఆర్థిక సాయం అందజేత

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలం లోని మూల రాంపూర్ సర్పంచ్ సుంచు సంతోష్ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందగా ఆయన కుటుంబాన్ని మెట్‌పల్లి మండల సర్పంచ్‌ల ఫోరం కమిటి ఆధ్వర్యంలో రూ.20వేలను ఆర్థిక సాయంగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆకుల రాజరెడ్డి, సర్పంచ్‌లు శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, సాగర్, మాజీ ఎంపిపి నేరేళ్ళ దేవేంధర్, నాయకులు కమటం రమేష్, గూడూరు తిరుపతి, సున్నం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

**NOTICE**

**IN THE COURT OF HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT JAGTAL**

I.A.No.1273 of 2021
in
O.S.No 21 of 2012

Between :
Vemula Srinivas and others ...Plaintiffs
and
Gurram Thirupathi (died) and others ...Defendants

To
D4-Gurram Anjanna, S/o Late Gurram Thirupathi Age 35 years. Occu: Agril, R/o Lambadipally village of Mallial mandal of Jagtial Dist.

**NOTICE**

Whereas the above named plaintiffs filed suit for declaration of title and perpetual injunction against the defendant (i.e Gurram Thirupathi died) and the plaintiffs are filed above said I.A.No.1273 of 2021 and same is posted on 14-11-2022 for the appearence of the defendant No.4 therein.

Several times notice sent to the defendant No.4 through court and personal service and same was returned, the plaintiffs are got orders from hon'ble court of publication and accordingly I.A notice sending through publication to defendant No.4. Therefore you are hereby required to attend before the hon'ble court on 14-11-2022 at 10-30 am either person or through advocate failing which the above said I.A allowed.

**By Order of the Court**
**Sd/- chithari mallaiah, Advocate, Jagtial**

# గుడిసె దగ్ధం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన అరికొప్పుల వెంకటి, శిరీషలకు చెందిన గుడిసె విద్యు దాఘాతంతో దగ్ధమైంది. బాధితుల స్థానికుల కథనం ప్రకారం శనివారం షార్టు సర్క్యూట్ కావడంతో గుడిసె కాలి పోవడంతో ఇంట్లో ఉన్న నగదుతో పాటు బంగారం,వెండి కాలిపోయాయి.ఆగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణనష్టం జరుగలేదు.శిరీష కుటుంబం అగ్ని ప్రమాదంతో అందోళనకు గురౌతన్నారు.భర్త వెంకటి ఉపాధి కోరాకు ఇటివల బయటదేశం వెళ్ళాడు

## ఘనంగా తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో జిల్లా గౌడ సంఘం అద్యక్షులు టిఆర్ఎస్ నాయకులు సామాజిక సేవకులు యువనాయకులు తాళ్లపల్లిశ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు మండల పరిధిలోని కొలిమికుంట గ్రామ పంచాయితి అవరణలో చొప్పదండి పట్టణంలోని పలుచోట్ల కేకును కట్ చేసి, స్వీట్లను పంపిణి చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు సందర్బంగా కేక్ కట్ చేసి మెమొంటో సర్పంచ్ తాళ్లపల్లి సుజాత జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్ అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పుట్టిన రోజుసందర్బంగా యువకులకు క్రీడా పోటీలు క్రికెట్, కబడ్డి, వాలీబాల్ పోటీలు నిర్వహించి మొదటి, రెండవ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, వార్డు సభ్యులు పంజాల బొందిగౌడ్, ఆకుల సురేష్, సత్తు తిరుపతి, నాయకులు నేరుమట్ల మల్లేష్, సత్తు నర్సయ్య, పోగుల రమేష్, సత్తు మోహన్, మాచర్ల రమేష్, తోట రాజన్న, చొక్కల్ల తిరుపతి, బొడ ఎల్లారెడ్డి, తుమ్మ ప్రశాంత్,ఎగొల్లపు రాజు, చొక్కల్ల లక్ష్మణ్‌సాయి, అజయ్, సత్యం,తిరుపతి, రాములు, విద్యార్థిని, విద్యార్థులు, యువకులు, తదితరులు పాల్గోన్నారు. చొప్పదండి పట్టణ ప్రధాన కార్యదర్శి పబ్బ సత్యనారాయణ ఆద్వర్యంలో జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించి ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని పబ్బ సత్యనారాయణ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నూతన లైన్స్ క్లబ్ ఏర్పాటుపై సమావేశం

రామగిరి, సెప్టెంబర్22, ప్రభాతవార్త



మండలంలో నూతనంగా లైన్స్‌క్లబ్ ఏర్పాటు చేయడంకు నేడు స్థానిక సాయిరాం గార్డెన్‌లో సమావేశంను నిర్వహించనున్నట్లు మూల్మురి శ్రీనివాస్ శనివారం తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో నూతనంగా లైన్స్ క్లబ్ ఏర్పాటు చేసి క్లబ్ తద్వారా పలు సేవ కార్యమ్రాలను చేపట్టడంకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. అందుకు నేడు స్థానిక సాయిరాం గార్డెన్‌లో సమావేశంను నిర్వహిస్తున్నట్లు అందుకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. కాగా ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా లైన్స్‌క్లబ్ గవర్నర్ రెక్కల నారాయణ రెడ్డితో పాటు అదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు హాజరైతారని జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు మూల్మురి శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ తీగలను అల్లుకుంటున్న పచ్చని కొమ్మలు

రామగిరి, సెప్టెంబర్22, ప్రభాతవార్త



విద్యుత్ తీగలను పచ్చని కొమ్మలు అల్లుకుంటున్నాయి. దీంతో ఎప్పుడు ప్రమాదం స్తంభవించునో తెలియక స్థానిక ప్రజలు భయబ్రాంతులకు గురైతున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో శ్రీపాద భవన్ ముందు గల విద్యుత్ తీగలకు ఏపుగా పెరిగిన వృక్షాల కొమ్మలు విద్యుత్ తీగలకు అల్లుకున్నాయి. (తీగలను కమ్మేస్తున్నాయి) దీంతో అటుగా వేళ్ళే ప్రజలు ప్రతిక్షణం ఎప్పుడు ఈ అల్లుకున్న విద్యుత్ తీగలతో ప్రమాదం స్తంభవించునో తెలియక అటుగా వెళ్లడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో అల్లుకున్న వృక్షాల కొమ్మలను ఎవరికి ప్రమాదం జరుగక ముందే తొలగించాలని కోరుతున్నారు.

## ఐక్య కార్యచరణసమితి ఎవరికి వ్యతిరేకం కాదు

### - పన్ను డిమాండ్ నోటీసులను సత్వరమే అందించాలి -ఐ.కా.స.

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ప్రజా ప్రతినిదులందరూ పార్టీలకు వర్గాలకు అథీతంగా పన్నుల తగ్గింపుకై జరుగుతున్న ఉద్యమంలో మాతో కలిసి రావాలని మున్సిపల్ ఇంటిపన్ను బాదితుల ఐకాస సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఐకాస సభ్యులు మాట్లాడుతూ మేము పెరిగిన ఇంటి పన్నుల తగ్గింపుకోసం చేసే పోరాటం మాత్రమేనని ఈ ఉద్యమం మున్సిపల్ పాలకవర్గానికి కాని, సిబ్బందికి కాని ప్రజా ప్రతినిదులకు కాని ఏ పార్టీలకు కాని వ్యతిరేకంగానో చేస్తున్నది కాదని అన్నారు. సామాన్య ప్రజల గొంతుకను ప్రభుత్వానికి వినిపించడానికి ఇంటి పన్నుల సమస్యలను వివరించడానికి క్షేత్రస్థాయిలో చేస్తున్న ఉద్యమం మాత్రమేనని అన్నారు. ఈ విషయంలో ఐక్యకార్యచరణ సమితి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని విమర్శిస్తున్న ప్రజా ప్రతినిదులు ఐకాస అంటెమిమ్మల్ని గెలిపించిన ప్రజ లేనని గుర్తించాలని చొప్పదండిలోని కుల సంఘాలు, ప్రజా ప్రతినిదులు యువజన సంఘాలతో ఏర్పడిందని అన్నారు. దీనిపై మాట్లాడిన వారిని వ్యక్తిగతంగా ఉద్యమానికి దూరం చేస్తూ నిర్వీర్యం చేయాలనే మీ ప్రయత్నం మానుకొని ప్రజలకు ఏం చేస్తే పెంచిన పన్నులు తగ్గుతయో ఆలోచించాలని హితువు పలికారు. వెంటనే ప్రతి ఒక్కరికి డిమాండ్ నోటీసులు అందించి రచ్చబండ ద్వారా అవగాహన కల్పించాలని గతంలో పెరిగిన ఇంటి పన్నుల కంటే రెండింతలు పెంచిన కట్టడానికి మేము సిద్దంగా ఉన్నామని ఖాళీ స్థలాలపై ఇంటి పన్నులను మినహాయించాలని కరీంనగర్ లో ఈ ప్రక్రియ ద్వారా పెంచిన పన్నులను అమలు చేసిన తర్వాత ఇక్కడ చేయాలని పన్నులు తగ్గించ డానికి మీ ద్వారా ఎక్కడికైనా, ఎవరి వద్దకైన రావడానికి మేము సిద్దమని, లెనట్లయితే అభివృద్దికి నోచుకొని పన్నుల పెంపు కోసం మాత్రమే ఏర్పాటు చేసుకున్న మున్సిపాలిటిని రద్దు చేసి గ్రామ పంచాయితి మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కుల సంఘాల అద్యక్షులు వాటి అనుబంద సంఘాల అద్యక్షులు, మేదావులు, ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## వైశ్య భవనంపై దుష్ప్రచారం ఆపాలి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని రాంబజార్‌లో గల వైశ్యులకు చెందిన వైశ్య భవనం (సర్దార్ సత్రం)పై చేస్తున్న దుష్ప్రచారం వెంటనే ఆపాలని జగిత్యాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచాల కృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తమ వైశ్య ప్రముఖులు,పూర్వికులు రిజిస్టర్ సేల్ డీడ్ నంబర్ 59/1952 ద్వారా కొనుగోలు చేసి స్వతంత్ర్య సమరయోదులు,భారత ఉప ప్రధాని సర్దార్ వల్లబాయ్ పటేల్ స్మారకంగా తమ వైశ్య పూర్వికులు వైశ్వ భవనం భవిష్యత్ తరాల వారికి స్పూర్తిని అందించాలనే యోచనలో,వైశ్యులకు వివిధ సేవలు అందించాలనే ఉద్దేశంతో 1969లో ఈ భవన నిర్మాణం కొరకు జగిత్యాల మున్సిపల్ నుండి పర్మిషన్ నంబర్ 79/69 ద్వారా పొంది అప్పటి వైశ్య భవనం స్థాపించబడినట్లు తెలిపారు.తీసుకుంటామని తెలిపారు.

కోరుట్ల వార్త

## అంగన్‌వాడీ కేంద్రంలో ముందస్తు దీపావళి సంబురాలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ముందస్తు దీపావళి సంబురాలు ఘనంగా జరుపుకున్నారు.శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ముందస్తు దీపావళి వేడుకలను చిన్నారులు, గర్భిణులు,బాలింతల మధ్య ఘనంగా నిర్వహించారు. దీపాలు ముట్టించి, టపాసులు కాల్చి, స్వీట్లు, పులిహోరా చిన్నారులకు అందజేశారు.అదేవిధంగా చిన్నారులకు పౌష్టికాహారం ఉపయోగం పై తల్లులకు వివరించారు. అనంతరం చిన్నారులకు అక్షరాబ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తార, నర్మద, అరుణ, ఆయాలు ఉన్నారు.

## ఎబివిపి ఆద్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



ఎబివిపి చొప్పదండి శాఖ ఆద్వర్యంలో స్థానిక ఎన్‌టిఆర్ చౌరస్తా వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా కోవ్వత్తులతో నివాళులు అర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అథితిగా అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ షరిఫోద్దిన్ పాల్గోన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటారని అన్నారు. 1959 అక్టోబర్ 21న డిఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్‌కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా చైనా రక్షణ బలగాలు సియాచెన్ భూబాగాన్ని అక్రమించేందుకు ప్రయత్నించడంతో సిఆర్‌పిఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడి పోరాడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి నగర కార్యదర్శి మునిగంటి రాజు, నగర ఎస్ఎఫ్‌డి కన్వీనర్ రజన్నల సాగర్, నగర సంయుక్త కార్యదర్శి మునిగంటి ఆదర్శ్, కార్యకర్తలు అజయ్, వెంకటేష్, అజయ్, సాగర్, తదితరులు పాల్గోన్నారు.

## జగిత్యాల జిల్లాకు ఈ నెల 28న వైయస్ షర్మిల రాక

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలో ఈ నెల 28న వైయస్ షర్మిల పర్యటించనున్నట్లు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చదల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 28న నిర్మల్‌లో పాదయాత్ర ముగించుకొని జగ్యిత్యాల జిల్లా బాదనకుర్తిలో పాదయాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు.అలాగే ముత్యంపేట షుగర్ ఫ్యాకర్టీ,మెట్టుపల్లి,జగిత్యాల,ధర్మపురి పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి డా.నాగేష్,జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు కామిని గంగాధర్,రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.




## దేవయ్య అందిస్తున్న సేవలు అభినందనీయం

**కళాశ్రీ ఆధ్వర్యంలో తపస్ జిల్లా అధ్యక్షుడు దేవయ్యకు సన్మానం**


జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఉపాధ్యాయ వృత్తితో పాటు,సామాజిక,సేవారంగాల్లో బోనగిరి దేవయ్య అందిస్తున్న సేవలు అభినందనీయమని కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు అన్నారు.జగిత్యాలకు చెందిన కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు బోనగిరి దేవయ్య జగిత్యాల జిల్లా తపస్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జగిత్యాల టీఎన్జీవో కార్యాలయంలో ఆయనను ఘనంగా సత్కరించారు.కళాశ్రీ గుండేటి రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలలో చురుకైన పాత్రను పోషిస్తూ,కళా,సాహితీ రంగాలలో దేవయ్య చేస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు.దేవయ్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని రాజు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ద్యావర సంజీవరాజు,టిఆర్ఎస్ నాయకులు వొళ్లెం మల్లేషం,పాత్రికేయులు సిరిసిల్ల వేణుగోపాల్,పెండెం మహేందర్,నాయకులు అక్కినపెల్లి కాశినాథం,గొల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు పొందిన ఉపాధ్యాయురాలికి ఘనంగా సన్మానం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం రామన్నపేట జిల్లా పరిషత్ హిందీ ఉపాధ్యాయురాలు తాటికిండ సదాలక్ష్మి ఇటీవల కీర్తి కిరీటి జాతీయ టాలెంట్ అవార్డు 2022 కన్న తల్లి ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో అవార్డు పొందడం పట్ల శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం జలజ, నాయకులు మల్లారెడ్డి, పాఠశాల విద్యా కమిటి చైర్మన్ కోరుట్ల రవి, మండల కో ఆప్షన్ సభ్యులు హాజరుద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ గోవింద్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెర్ప్ మార్కెటింగ్ కొనుగోలు కేంద్రాల సభ్యులకు శిక్షణ తరగతులు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో జగిత్యాల రూరల్,అర్బన్ మండలాలకు చెందిన వానాకాలం సెర్ప్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాల మహిళ సంఘాల నిర్వహకులకు,సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. శనివారం రూరల్ మండలంలో 18 కొనుగోలు కేంద్రాలు, అర్బన్ మండలంలో 5 కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఆయా కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన,కావాల్సి న ఇన్రా ఏర్పాట్లు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాఆ కొనుగోలు ప్రక్రియ చేయాలని,తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు మార్కెటింగ్ కరపత్రాలు, పొస్టర్స్, పుస్తకాలు,రిజిస్టర్లు అందించారు.ఏపీయం వి.గంగాధర్,సిసిలు విద్యాసాగర్, గంగారాం, రవీంధర్,సంతోష్,అన్ని కేంద్రాల కమిటీ సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం రౌండ్ టేబుల్ సమావేశం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



తెలంగాణ అంబేద్కర్ సంఘం జగిత్యాల జిల్లా కార్యవర్గ రౌండ్ టేబుల్ సమా వేశాన్ని జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్లో శనివారం నిర్వహించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మిరాజ్యం,ప్రధాన కార్యదర్శి పూదూరి శోభన్ తెలిపారు,ఈ సమావేశంలో జిల్లాలో జరిగే కార్యక్రమాలపై చర్చించ డం జరిగింది.అనంతరం జిల్లా ఉపాధ్యాక్షులుగా కొడిమ్యాల మండలానికి చెందిన బోనగిరి లక్ష్మినర్స య్యను నియమించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గుడిసె రవి,ఆయా మండలాల అద్యక్ష కార్యదర్శులు అంబేద్కర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థుల స్వాగతోత్సవ హంగామా

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున ప్రథమ సంవత్స రం విద్యార్థుల స్వాగతోత్స వ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన ఆటపాటలతో హోరెత్తించారు.ద్వితీయ సంవత్స రం విద్యార్థులు ప్రథమ సంవత్స ర విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగించారు.ఉత్తమ విద్యకు పేదరికం అడ్డురాదని సమాజంలో అనేకమంది పేద విద్యార్థులు పేదరికాన్ని జయించి నేడు అత్యున్నత స్థానాన్ని అధిరోహించాలని గొల్లపల్లి మండల విద్యాదికారి జమున,ఎస్సై దత్తాద్రి విద్యార్థులకు సూచించారు.కళాశాల ప్రిన్సి పల్ ఏనుగుల మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,కళాశాల లెక్చరర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ఆటపాటలతో హోరెత్తించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నియోజకవర్గ నాయకురాలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని ఒబులాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి దుద్దుల రాజ్ ఆనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిజెపి నియోజకవర్గ నాయకురాలు, మాజీ జడ్పిటిసి జెఎన్.సునీత వెంకట్ శనివారం పరామర్శించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు రైస్, అయిల్ డబ్బా అందించి వారి పిల్లలను ఎంతవరకు చదివితే అంతవరకు చదివించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాద్యక్షుడు



ముద్దం సత్యనారాయణగౌడ్, కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం నవీన్‌రెడ్డి, బూత్ అధ్యక్షుడు గుండు భూమగౌడ్, వెంకటేష్, కోరుట్ల నవీన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని జడ్‌పిహెచ్ఎస్ పెగడపల్లి ప్రధానోపాధ్యయులు లింగంపెల్లి లచ్చయ్యకు ఉత్తమ ఉపాధ్యాయుడు ఆవార్డు వచ్చిన సందర్భంగా పెగడపల్లి పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు లచ్చయ్యను జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ ఆవిష్కార్ పౌండేషన్ మహారాష్ట్ర వారిచే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఆవార్డు ఆందుకోవటం సంతోషకర విషయం అన్నారు. ఉపాధ్యాయుడు లచ్చయ్య సేవలను, నిబద్ధతను, సామాజిక సేవలను గుర్తించి ఆవార్డు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, ఉప సర్పంచ్ సాగర్ రావు, ఎస్ఎంసీ చైర్మన్ లావణ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ చేసిన జయచంద్ర

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూరు, మండల పరిధిలోని కొండపల్కల గ్రామంలో అడప రాజయ్య, పెరమళ్ళ రాజలక్ష్మీ, నల్లగొండ సంపత్, పాశం మల్లారెడ్డి, జోగు ఎల్లమ్మ, గట్టు జ్యోతి ఇటీవల వివిధ కారణాలతో ఆరుగురు మృతి చెందారు. శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు ఓరెమ్ జయచంద్ర మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఐదు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 50కిలోల బియ్యాన్ని జయచంద్ర అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు దూలం కిరణ్‌గౌడ్, రావుల శంకరచారి, రాపాక ప్రవీణ్ మండల ఉపాధ్యక్షులు, కత్తి ప్రభాకర్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి అడప రవి, ఎండి షకిల్ శాతరాజు శ్రీనివాస్, గట్టు మల్లేశం, బొంద్యాలు, పెరమండ్ల రాజు, బొడ్డు సాయిలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ను సేవ్ చేస్తే ఉత్పత్తి చేసినట్లే

**-ఎన్ఐటీ ప్రొఫెసర్ ఎన్వీ శ్రీకాంత్**

**-ఫాక్ట్స్, కంట్రోలర్స్‌పై గెస్ట్ లెక్చర్**

తిమ్మాపూర్, ప్రభాతవార్త :



విద్యుత్ ఎంతో విలువైందని, నేటి రోజుల్లో కరెంటు లేకుండా ఏ పని జరుగదని ఎస్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ ఎన్వీ శ్రీకాంత్ అన్నారు. విలువైన విద్యుత్‌ను సేవ్ చేయడం ద్వారా ఉత్పత్తి చేసినట్లే అని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న గెస్ట్ లెక్చర్ కార్యక్రమాల్లో భాగంగా శ్రీకాంత్ ఇంటలిజెంట్స్ ఫ్యాక్స్ అండ్ కంట్రోలర్ అప్లికేషన్స్ ఇన్ పవర్ అంశంపై గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. ఎలక్ట్రికల్ పవర్‌ను పొదుపుగా వాడాలన్నారు. సహజ వనరులతో విద్యుత్ ఉత్పత్తి అవుతున్నందున వృథా చేయెుద్దని సూచించారు. సహజ వనరులు తరిగిపోతున్నందున ప్రాత్యామ్నాయ విద్యుత్ సోలార్ పవర్ జనరేషన్, సహజ వనరుల విద్యత్ పొదుపుపై దృష్టిపెట్టాలన్నారు. ఒక యూనిట్ పవర్ ను ఆదా చేస్తే, ఒక యూనిట్ పవర్ను ఉత్పత్తి చేసినట్లే అని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యుత్‌ను సేవ్ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పవర్ ఎలక్ట్రానిక్స్ డివైసెస్ ఎలా పవర్‌ను ట్రాన్స్ మిషన్ చేయడానికి ఉపయోగ పడతాయో తెలిపారు. పవర్ ఎలక్ట్రానిక్ డివైస్ అయిన స్టాటికామ్, డైరెక్టర్ కంట్రాక్ట్ రియాక్టర్, స్టాటిక్ వ్యాక్ కంపేన్సే టర్, థెరిస్ట్ కంట్రోలర్ సీరీస్ కెపాసిటర్, థెరిస్ట్ కంట్రోలర్ సీరీస్ రియాక్టర్‌పై లోతైన విశ్లేషణ చేశారు. మ్యాట్‌లాబ్ సాఫ్ట్‌వేర్, వాటి ప్యారీమీటర్స్, లింక్ చేయడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు, సెక్రటరీ జువ్వాడి సుమిత్‌రావు, ప్రిన్సిపాల్ కేఎస్ రావు, ఈసీఈ హెచ్‌వోడీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన భారీ వృక్షంపడేందుకుసిద్ధం

రామగిరి, అక్టోబర్23, ప్రభాతవార్త



మండలంలోని సెంటీనరీకాలని(పన్నూరు) ప్రధాన రోడ్డు పక్కన ఎండిన భారీ వృక్షం దర్శనమిస్తోంది. ఇది ఎప్పుడు కింద పడునో ఏ ప్రమాదం జరుగునోని స్థానిక ప్రజలు చిన్నచిన్న దుకాణాల సముదాయం నిర్వహించుకునే బిక్కుబిక్కు మంటున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని మంథని పెద్దపల్లి ప్రధాన రోడ్డు సెంటీనరీకాలని(పన్నూరు) వద్ద ఎండిన భారీ వృక్షం పడేందకు సిద్ధం దర్శనమింస్తోంది. దీంతో ప్రజలు భయాందోళనలో ఈ ప్రదేశం నుంచి ప్రయనిస్తున్నారు. నిత్యం ఈ రోడ్డు భారీ వాహనాలు.జన సంచారంతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఒకవేళ అకస్మాత్తుగా ఈ ఎండిన భారీ వృక్షం కూలితే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది సంబంధిత అఇకారులు వెంటనే స్పందించి ఈ వృక్షాన్ని తొలగించాలని కోరుతున్నారు.

# సింగరేణి కాంట్రాక్టర్ల సమావేశం

రామగిరి, అక్టోబర్23, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని కాంట్రాక్టర్లందరూ ఆదివారం స్థానికంగా సెంటీనరీకాలనీలో సమావేశమైయ్యారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో గల సింగరేణి కాంట్రాక్టర్లు అందరు సమావేశమై వారి సమస్యలను చర్చించుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కాగా నూతన కమిటీ ఏర్పాటును కాంట్రాక్టర్లందరి సంక్షమంలో 27న ఎన్నుకోవాలని తీర్మానించారని సమాచారం.

# తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన కమిటీ

రామగిరి, అక్టోబర్23, ప్రభాతవార్త



తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కమిటీని రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల శ్రీపాద భవనల్‌లో ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు ఆదేశాలతో ఎన్నుకున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల శ్రీపాద భవన్‌లో ఆదివారం తెలంగాణ ఉద్యోగుల పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు ఆదేశాలతో ఎన్నికల అధికారులు గౌఢ అంజనేయులు, చిలుక శ్రీనివాస్‌ల పర్యవేక్షణలో నిర్వహించగా నూతన అధ్యక్షునిగా తుమ్మ మధుసూధన్, ప్రధాన కార్యదర్శిగా కొలిపాక సారయ్య, కోశాధికారిగా కొలిపాక నాగేష్‌లను ఎకగ్రీవంగా సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. అదే విధంగా అసోసియన్ అధ్యక్షులుగా అనబత్తుల కోటేశ్వర్‌రావు, గౌఢ ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా మహేశుని వెంకటేషం, వేముల తిరుపతి, మారత్తా నారాయణ, అడెపు శారధ, సహాయకార్యద్శిగా తుమ్మ భరత్, మన్నాల ప్రసాద్, వేముల సతీష్, ఆర్గనైజర్ సెక్రటరీగా తాటిపాముల దత్తాత్రేయ, గుడిమల్ల సత్యానారాయణ, బొద్దల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా ఆడెపే రవి కుమార్, కార్యవర్గ సభ్యులుగా సంపత్, శ్రీనివాస్, రమేష్, కరుణాకర్, అశోక్, క్రిష్ణలను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సంఘం అబివృద్ధికి నిరంతరంగా రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాలతో పని చేస్తామని అన్నారు. సంఘంలోని సభ్యులకు ఎవరికైన సమస్యలుంటే తమను సప్రందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సదానందం, రాజయ్యసమ్మయ్య, సత్యం, విట్టల్, ఆనంద్, సత్తయ్య తదితరులున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిదే శిని హర్షిత ఇటీవల అనారోగ్యానికి గురై మంథని ఎమ్మెలే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా 18వేల రూపాయల చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు ఆదివారం ముత్తారంమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, వార్డు సభ్యులు ఆకోజు అశోక్, బైరి రాజు, బోనగారమేష్,కాంగ్రెస్ సీనియర్ నేతలు లక్కం ప్రభాకర్, మాజీ వార్డు సభ్యులు మండల రవీందర్, సల్పాల అయిలయ్య రత్న తిరుపతి, పుప్పాల కమలాకర్, తోడేటి శశి కుమార్, వీరగోని వీరయ్య గౌడ్, నందు, దొంగల గట్టయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు వీరగోని అంజి, మేకలసంతోష్ తదితరులున్నారు.

# అర్థాంతరంగా నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులు

**- నిలిచిపోయిన రాకపోకలు**

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి–మేడిపల్లి రహదారి నిర్మాణ పనులు సంవత్సరాల కాలంగా కొన'సాగుతూనే ఉన్నాయి'. గత కొద్ది సంవత్సరాల క్రితం ఈ రోడ్డు నిర్మించాలని చందుర్తి మేడిపల్లి మండల ప్రజలు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం 2018 సంవత్సరంలో 19 కోట్ల 75 లక్షల రూపాయలను మంజూరు చేయగా ఇట్టి నిధులతో రోడ్డు పనులు ప్రారంభించారు. చందుర్తి నుండి మోత్కురావుపేట వరకు రోడ్డు నిర్మాణం చేయవలసి ఉండగా మధ్యలో అటవీశాఖ భూమి ఉండడంతో నిర్మాణానికి బ్రేక్ పడింది. చందుర్తి గ్రామ శివారు నుండి మూడు కిలోమీటర్ల రహదారికి అటవీశాఖ అనుమతులు రాకపోవడంతో రోడ్డు పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. మూడు కిలోమీటర్ల రహదారిలో ఐదు బ్రిడ్జిల నిర్మాణం చేపట్టవలసి ఉంది. ఒర్రె శివారులో తాత్కాలికంగా పైపులు వేసి మట్టిపోసినప్పటికీ వర్షానికి కొట్టుకుపోయింది. కల్వర్టు వద్ద తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో ఇంతవరకు రెండు మండలాలకు రాకపోకలు జరిగాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో చందుర్తి, మేడిపల్లి మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా మూడు కిలోమీటర్ల రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి కల్వర్టు పనులు కూడా పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఏదిఏమైనా అటవీశాఖ అనుమతుల పేరిట రోడ్డు నిర్మాణ పనులు కొన'సాగుతూనే' ఉన్నాయి.

# టీమిండియా గెలుపుతో సంబరాలు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



ట్వంటీ ట్వంటీ క్రికెట్ వరల్డ్ కప్‌లో భాగంగా ఆదివారం రోజున పాకిస్థాన్ ఇండియా మధ్య జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో చివరి బంతి వరకు ఉత్కంఠభరితంగా సాగి ఒక దశలో ఈ రన్ రేటును ఛేదించడం కష్టం అనుకుంటున్న తరుణంలో టీమిండియా విజయం సాధించిందని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో యువత టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. టీమిండియా పాకిస్థాన్‌పై మ్యాచ్‌లో విజయం సాధించి ముస్తాబాద్‌కు ముందస్తు దీపావళిని తీసుకొచ్చిందని యువకులు, పిల్లలు, పెద్దలు సంబురాల్లో మునిగిపోయారు.




# వైభవంగా మహాలింగార్చన

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం మాసశివరాత్రి సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం శ్రీస్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, సదస్యం గావించారు. సాయంత్రం కళ్యాణ మండపంలో స్థానాచార్యులు భీమాశంకర శర్మ ఆధ్వర్యంలో వైభవంగా మహాలింగార్చన జరిగింది. భక్తులు లింగార్చనలో పాల్గొని తరించారు.

# మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా పిట్ల రాంగోపాల్

ముస్తాబాద్, ప్రభాతవార్త :



ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించగా కార్యవర్గం మొత్తాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. అధ్యక్షులుగా పిట్ల రాంగోపాల్, ఉపాధ్యక్షులుగా గీస శంకర్, జింక మల్లేషం, జెల్ల శ్రీకాంత్, గొడుగు శంకర్, గాడిచర్ల రామచంద్రం, ప్రధాన కార్యదర్శిగా చాడ శ్రీనివాస్, కోశాధికారిగా రంజాన్ వెంకటేశ్, సహాయ కార్యదర్శులుగా గజ్జెల రాజు, గీస భిక్షపతి, కట్ట రవి, నందం, రమేశ్, వెంకటి, రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఈ కార్యక్రమంలో మామిండ్ల భూపతి, జెల్ల వెంకటస్వామి, గాడిచర్ల దేవయ్య, పోతిరెడ్డి రాజయ్య తదితరులు, ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

# చిరుత జాడకై సీసీ కెమెరాల ఏర్పాటు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలం ఇందిరానగర్‌లో చిరుతపులి సంచారం కోసం అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ పిట్ల నాగరాజు తెలిపారు. ఇటీవల ఇందిరానగర్‌లో చిరుతపులి సంచారం కలకలం రేపింది. ఓ లేగదూడపై చిరుతపులి దాడిచేసి చంపేయడంతో గ్రామంలో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భూలక్ష్మి, అటవీ సిబ్బందితో కలిసి చిరుతపులి జాడ కనుగొనేందుకు సీసీ కెమెరాలు బిగించారు.

## రాగి అంబలి పంపిణి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

పట్టణంలోని గీతనగర్ పాఠశాల విద్యార్థులకు సత్యసాయి ట్రస్ట్ అధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ శనివారం రాగి అంబలి పంపిణి చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాగి అంబలితో శారిరకంగా మానసికంగా ఎదగడానికి పౌష్టికాహారం ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అంగాన్వడి కేంద్రాల ద్వారా గర్భిణీల స్త్రీలకు చిన్న పిల్లలకు పౌష్టికహారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మున ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం బడులను బలోపేతానికి విశేష కృషి చేయడం జరుగుతుందని అన్నారు. డిఈవో రాధాకిషన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లి రాంమోహన్, ఎంఈవో దుస రఘుపతి, ఉపాధ్యక్షుడు కొమిరే సంజీవ్, బిట్ల శ్రీనివాస్, మెరుగు శేఖర్ పాల్గొన్నారు.

## 17 బెటాలియంలో రక్తదాన శిభిరం



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**

పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవల్లో భాగంగా సర్దాపూర్‌లోని 17 బెటాలీయంలో రక్తదాన శిభిరని బెటాలియం కమాండెంట్ సుబ్రమణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడతూ విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరిస్తు రక్తదాన శిభిరం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అమరవీరుల జ్ఞపకార్ధం పోలీస్ ఫ్లాగ్‌డే నిర్వహించుకోవడం జరుగుతుందని తెలపారు. సమాజ రక్షణ కోసం ప్రాణాలను కూడా లెక్క చేయని విధి నిర్వహణ రక్షకులు పోలీసులు అని అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అని అన్నారు. రక్తదాన శిభిరంలో 20మంది సిబ్బంది రక్తదానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హీన, రవి, అసిస్టెంట్ కమాండెంట్ పార్ధసారథి, ఆడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ శైలజ, ఆర్ఐ నారయణ, శంకర్, రాజేందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బెటాలీయన్‌లో ఓపెన్ హౌస్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**

అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సర్ధాపూర్ 17బెటాలీయన్‌లో విద్యార్ధులకు పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఓపెన్ హౌస్‌లో విద్యార్ధులకు పోలీస్ శాఖకు సంబంధించిన ఆయుదలు, కమ్యూనికేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్ధులకు ఫైర్‌గన్‌ల యెక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ పార్ధసారథి, ఆర్‌ఐలు పి నారాయణ, డి శంకర్, శ్రీదర్, రాజేందర్ పాల్గొన్నారు.

## అనుమల్ల మరణం టిపిటిఎఫ్‌కు తీరని లోటు

**టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతూరి మహేందర్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**

ఉపాధ్యయ ఫెడరేషన్‌కు సమాజానికి ఎనలేని సేవలు అందించిన నాయకుడు అనుమల నాగభూషణం అని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతూరి మహేందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పాతూరి మహేందర్ మాట్లాడుతూ టిపిటిఎఫ్ సంఘనికి నాగభూషణం మరణం తీరని లోటు అని అన్నారు. మూడు దశబ్ధాలుగా సుదీర్ఘకాలంలో విద్యార్ధుల శ్రేయస్సు కోసం పాఠశాలల అభివృద్ధి కోసం సమాజహితం కోసం పని చేశారని అన్నారు. కరీంనగర్ లో జరిగే సంతాప సభకు ఉపాధ్యాయిలు పెద్ద ఎత్తున హాజరుకావలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపల్ రెడ్డి, రాంనాథ్, మల్లరపు పురుషోత్తం, వాసుదేవరావు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక



**ముస్తాబాద్, ప్రభాతవార్త**

ముస్తాబాద్ మండల ప్రెస్‌క్లబ్‌కు ఎన్నికలు నిర్వహించగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా చెవుల మైలారం యాదవ్(ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా కొల్లూరి శంకర్(టిఎస్24), చింతల మహేష్(దిశ), ప్రధాన కార్యదర్శిగా రాచమడుగు వెంకటేశ్వరరావు(ఎస్ఎస్‌కేబుల్), కోశాధికారిగా కూర సంతోష్(నవతెలంగాణ), కార్యదర్శిగా అబ్రమేని దేవేందర్(వెలుగు), సహాయ కార్యదర్శులుగా పందిర్ల రవికాంత్‌గౌడ్(వార్త దినపత్రిక), రుద్రోజు శ్రీనివాస్(టైం టుడే), గౌరవ సలహాదారులుగా అవధూత శేఖర్(సాక్షి దినపత్రిక), తడక లక్ష్మీనారాయణ(సమయజ్యోతి)లను కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని పాత్రికేయ సోదరులు అభినందించారు. ఇట్టి పదవీకాలం రెండు సంవత్సరాలపాటు కొనసాగనున్నట్లు కమిటీ నిర్ణయించినట్లుగా అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు గున్నాల పర్శరాములుగౌడ్(అక్షరం), గుండవేని దేవరాజు(తెలంగాణ ఎక్స్‌ప్రెస్), కస్తూరి వెంకటరెడ్డి(జనగొంతు), జింక పవన్ కుమార్(ఆదాబ్ హైదరాబాద్), బత్తుల వెంకటేష్(పీపుల్స్ న్యూస్), తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చెవుల మైలారం యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గాను సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## బాలికల సాధికారి క్లబ్ ప్రారంభం



**ఎలిగేడు, ప్రభాతవార్త**

బాలికలకు ఏ సమస్య వచ్చినా ఎదుర్కొనే ధైర్యం ఉండాలని ఎలిగేడు సర్పంచి బూర్ల సింధుజ అన్నారు. శనివారం ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మహిళ సాధికారిక క్లబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాలికలకు ఏ సమస్య ఉన్న సాధికారిక క్లబ్ కు తెలియజేస్తే సమస్యను పరిష్కఆరం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం జీవన్‌రెడ్డి, హేమలత, వైద్యాధికారి నిస్సి క్రిస్టానా, ఎఎస్సై భాస్కర్, షీటీం కానిస్టేబుల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శబరికి అయ్యప్ప భక్తుల పాదయాత్ర



**చందుర్తి, ప్రభాతవార్త**

కేరళ రాష్ట్రంలోని శబరిమలకు అయ్యప్ప భక్తులు పాదయాత్ర చేపట్టారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తుడు గంప పవన్ పాదయాత్ర ద్వారా శబరిమలకు బయలుదేరాడు. పదమూడు వందల కిలోమీటర్లు 42 రోజుల్లో చేరతామని అయ్యప్ప భక్తుడు పవన్ తెలిపారు. పవన్‌తో పాటు వేములవాడకు చెందిన అయ్యప్ప భక్తులు రాజు, శ్రీనివాస్, హరీష్, మహాపాదంతో శబరికి బయలుదేరారు. శబరిమలకు పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప భక్తులకు భక్తులు, ప్రజలు స్వాగతం పలికారు.

## డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలంటూ ధర్నా



**ముస్తాబాద్, ప్రభాతవార్త**

బీజేవైయం మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి, ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు హామీ నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి కేటిఆర్ ఎని న్నసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో బీజేవైఎం అనుబంధ సంస్థలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు కుడుకల జనార్దన్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, పట్టణ అధ్యక్షుడు మెంగని మహేందర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కేసగాని తిరుపతి, బోయిని వేణు, రాజం బాబు, మద్దికుంట రమేష్, గుడికందుల మహేందర్, ప్రధాన కార్యదర్శులు కిట్టు, పెంజర్ల కళ్యాణ్, కార్యదర్శుళు మెరుగు అజయ్, పోచంపల్లి బాలాజీ, కుడకల జీవన్, సంగం మారుతి, మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు పీఏసీఎస్ డైరెక్టర్ ఎల్ల గిరిధర్‌రెడ్డి, బిజెపి పార్టీ అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్‌రెడ్డి, శ్రీనివాసరావు, సతీష్, జిల్లా సహాయ కార్యదర్శి బాధ నరేష్, చిగురు వెంకన్న, హర్షవర్ధన్, గోపి, మల్లారెడ్డి, మహేందర్‌రెడ్డి, ప్రణీత్, సాయి, సృజిత్, కనకరాజు, సంధేష్, వంశీ, బీజేపీ పార్టీ, బీజేవైయం నాయకులు పాల్గొన్నారు.

## వేదవ్యాస పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వేదవ్యాస హై స్కూల్‌లో శనివారం కరీంనరగ్ శ్రీలక్ష్మీ గణపతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకునే పిల్లలతోపాటు వారి తల్లిదండ్రులకు ఉచితంగా బిపి, షుగర్, సిబిపి, ఈసీజీ షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు లోకేష్ బీరకాయల మాట్లాడుతూ విద్యార్థులు వ్యాయామం క్రమం తప్పకుండా చేయాలన్నారు. విద్యార్థులు మానసికంగా ధృఢంగా ఉండాలంటే ఉదయమే నిద్ర లేచి యోగ, వ్యాయామం చేస్తూ పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వర్, దివాకర్, సదయ్యు, డాక్టర్‌లోకేష్, బీరకాయల బాలకిషన్‌రావు, సుభాష్‌రెడ్డి, సాయి, కృష్ణరావు, రామకృష్ణ, నవీన్, తిరుమల, వినిత, సంపత్ ఉన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు కౌంట్ డౌన్

## - రేపే ఆఖరి రోజు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) బాధితులకు కౌంట్ డౌన్ ముగియనుంది. ఈ నెల 25వ తేదీ దీపావళి రోజు బాధితులకు కొంత మేరకు డబ్బు ఇస్తామని ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల అఖిల పక్ష కమిటీ నాయకులు ప్రకటించారు. దాదాపు ఏడాది కాలంగా కొనసాగుతున్న ఈ చర్చలకు ముగింపు జరిగే ఆసన్నం అయ్యింది. దాదాపు గత ఏడాది క్రితం ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాలు పెట్టిస్తామని కొంత మంది సబ్ కాంట్రాక్టర్లు బోర్డర్ల ద్వారా డబ్బులు వసూలు చేసి విషయం విధితమే. ఆర్ఎఫ్‌సిఎల్‌లో తాత్కలిక ఉద్యోగాలను పర్మినెంట్ ఉద్యోగాలుగా నమ్మించి వందలాది మంది నుంచి డబ్బులు తీసుకొని కాంట్రాక్టు పనుల్లో చేర్పించారు. కాంట్రాక్టర్ కాల పరిమితి ముగియడంతో వీరిని పనుల్లో నుంచి తొలగించడంతో అసలు విషయం బయట పడింది. ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టు కార్మికులు ఉద్యోగంలో అన్నా కొనసాగించాలని, లేకపోతే డబ్బులు వాపసు చేయాలని ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో ఇరువర్గాలకు ఘర్షణ మొదలయ్యింది. ఈ క్రమంలోనే అఖిల పక్ష కమిటీని ఏర్పాటు చేశారు. ఈ అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో ఎంత మంది కార్మికులను నియమించారు. ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయని, ఎంత మందిని అదనంగా పెట్టారు, ఎంత మంది నుంచి ఎంతెంత వసూలు చేశారనే వివరాలు సేకరిస్తూ అఖిల పక్ష కమిటీ ముందుకు పోతుంది. ఇందులో ప్రధానంగా ఇద్దరు గోపగాని మోహన్ గౌడ్, గుండు రాజు అనే సబ్ కాంట్రాక్టర్లు ఉన్నట్లు తేలింది. గోపగాని మోహన్ గౌడ్ 145 మంది నుంచి 7.5కోట్ల రూపాయలు, గుండు రాజు 98 మంది నుంచి 5కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు అఖిల పక్ష కమిటీ నాయకులు ఇటీవల విలేకరులకు తెలిపారు. 12కోట్ల 50లక్షల రూపాయలలో 3.90కోట్లు అంటే దాదాపుగా 4 కోట్ల రూపాయలు ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి అధికారికంగా కాంట్రాక్టు పొందిన ఫైవ్ స్టార్ లాజిస్టిక్ కంపెనీ కాంట్రాక్టర్‌కు గుడ్ విల్‌గా ఇచ్చి వీరు సబ్ కాంట్రాక్టర్లుగా అధికారం పొందారు. ఇందులో దాదాపు 390 మంది మాత్రమే తీసుకోవాల్సి ఉండగా అదనంగా మరో 300 మంది అదనంగా తీసుకోవడం వల్ల కార్మికుల తొలగింపు అనే సమస్య మొదలయ్యింది. ఫైవ్ స్టార్ కంపెనీ వారు కాలపరిమితి ముగిశాక గుజరాత్‌కు చెందిన చౌదరీ కంపెనీ కాంట్రాక్ట్ చేజిక్కించుకోని వచ్చింది. ఆ తరువాత తన వద్ద అదనపు కార్మికులను ఉంచుకోనని తొలగించడంతో సమస్య మొదలయ్యింది. దీంతో కార్మికులకు డబ్బులు వాపస్ ఇవ్వడానికి అఖిల పక్షం కమిటీ ఏర్పాటు అయ్యింది. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుడు ఉద్యోగం లేక, డబ్బులు పోవడంతో అప్పుల పాలైన తాము ఏ ఆధారం లేదని ఆవేదన చెందుతూ ఒకరు ఆత్మహత్య చేసుకోగా, మరో ఇద్దరు ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డారు. ఈ పరం పరలోనే మావోయిస్టులు కూడా సమస్యను పరిష్కరించాలని, బాధితుల నుంచి తీసుకున్న డబ్బులు వాపస్ చేయాలని హెచ్చరికలు చేస్తూ లేఖలు పంపిన దరిమిలా స్థానిక ఎమ్మెల్యే అఖిల పక్ష కమిటీని ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో అన్ని వివరాలు సేకరించాక అఖిల పక్షం కమిటీ కార్మికులకు డబ్బులు చెల్లించేందుకు దీపావళి పండుగను వాయిదా నిర్ణయించింది. ఈ నెల 25వ తేదీ మంగళవారం నాటి వరకు బాధితులకు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. రేపు సోమవారం ఆఖరి రోజు కాగా మంగళవార నాడు అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలోబాధితులకు డబ్బు చెల్లించాల్సి ఉంది. అయితే ఎవరి వద్ద నుంచి ఎంత డబ్బు వస్తే ఆ మొత్తాన్ని అందరికీ పంచుతామని అఖిల పక్షం కమిటీ నాయకులు చెప్పారు. ఇంత వరకు ఎంత వస్తుందనేది గోప్యంగానే ఉంది. ఇద్దరు కాంట్రాక్టర్లలో ఎంత నిలువ ఉంది అనేది ఇంకా గోప్యంగానే ఉంది. ఇదంతా 25వ తేదీనాడే తేల్చుతారని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. సోమవారం రోజు గడిస్తే మంగళవారం నాడు డబ్బులు వస్తాయని వందలాది మంది ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# డిగ్రీ ప్రవేశాలకు చివరి ప్రత్యేక అవకాశం




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** డిగ్రీ ప్రవేశాలకు దోస్త్ ద్వారా ప్రత్యేక చివరి అవకాశం 25 అక్టోబర్ నుండి 28 వరకు కలదని ఇప్పటికే వివిధ కళాశాలల్లో చేరి సిసి ఓటిపి చెప్పిన విద్యార్థులు దీనికి అర్హులు కారు. ఇప్పటివరకు దోస్తు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని విద్యార్థులను ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియో గించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని దీనిని ఇంటర్ పూర్తయిన వారు, పాలిటెక్నిక్ డిప్లమా పూర్తి అయిన వారు వినియోగించుకోవాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. వై. సత్య కోరారు. 2022-23 విద్యాసంవత్స రానికి ఇదే చివరి అవకాశం అని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు వెంటనే తమ సర్టిఫికేట్స్‌తో కళాశాలలో సంప్రదించాలని కోరారు. ఆదివారం, సెలవు దినాలలో సైతం విద్యార్థుల సౌకర్యం కోసం సిబ్బంది అందుబాటులో ఉంటారని వెంటనే వారిని సంప్రదించి ప్రవేశం పొందవచ్చని తెలిపారు. ఆధార్ లింక్ కలిగి ఉన్న ఫోన్ అందుబాటులో ఉంచుకోవాలని, దోస్తు ప్రవేశాలలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా కళాశాల నందు విహెచ్ఎల్పీ సెంటర్ అందుబాటులో ఉందని దాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. కళాశాల ప్రవేశాల కొరకు ప్రిన్సిపల్ నెం. 9949136656, సహాయ సిబ్బంది నెం. 9440933848, 9866078290 లను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ డా. వై. సత్యనారాయణ పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

# ఖాతాదారుల సేవలే గాయత్రి బ్యాంకు లక్ష్యం

## - అందరి కృషితోనే బ్యాంకుకు అవార్డులు
## - గాయత్రి బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:** ఖాతాదారుల సేవలే గాయత్రి బ్యాంకు ముఖ్య లక్ష్యమని గాయత్రి బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాతాదారులు,ప్రజలందరి సహకారంతోనే ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఉత్తమ అవార్డులు సాధిస్తుందని అన్నారు. ఇటీవలే కో ఆపరేటివ్ రంగంలో రెండు విభాగాల్లో బ్యాంకింగ్ ఫ్రాంటియర్స్ 2022 అవార్డులకు గాయత్రి బ్యాంకు ఎంపికై,రెండు అవార్డులు కైవసం చేసుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. అవార్డులను బ్యాంక్ చైర్మన్ ముత్యాల లక్ష్మణ్‌రెడ్డి, సీఈవోగా తాను అందుకున్నట్లు తెలిపారు. దేశంలో చివరిగా స్థాపించిన ఓ ఆపరేటివ్ బ్యాంకు నేడు తెలంగాణ రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచి, రూ. 1200 కోట్ల డిపాజిట్లు, 870 కోట్ల రుణ విలువ కలిగి, 2070 కోట్ల వ్యాపారాన్ని సాధించామన్నారు. బ్యాంకులో ఖాతాదారుడిగా ఉన్న వారు ప్రమాదవశాత్తూ మృతి చెందితే ఆ కుటుంబానికి లక్ష రూపాయల ఇన్సురెన్సు అందజేస్తున్నామని పేర్కొన్నారు. అవార్డులు అందుకున్నందుకు గాను, పలువురు సీఈవో శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. ఈ సమావేశంలో అడ్మినిస్ట్రేషన్ జనరల్ మేనేజర్ శ్రీలత తదితరులున్నారు.

# ఎఫ్ఐఆర్‌లో నిందితుల పేర్లు తొలగించవద్దు

## - ఫిర్యాదులపై కూడా చర్యలు తీసుకోండి
## - బుగ్గారం ఎస్సైకి మానవ హక్కుల కమీషన్ ఆదేశాలు

**బుగ్గారం,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల పోలీస్ స్టేషన్ గేటు ముందు 2022 మే 01న జర్నలిస్ట్‌పై జరిగిన దాడి కేసులో నిందితుల పేర్లు తొలగించకూడదని, అలాగే చుక్క గంగారెడ్డి చేసిన మరో రెండు ఫిర్యాదులపై కూడా తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని బుగ్గారం ఎస్సైకి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ ఆదేశాలు జారీ చేసింది. హెచ్ఆర్‌సి చైర్పర్సన్ జస్టిస్ గుండా చంద్రయ్య జారీ చేసిన ఆర్డర్ ప్రతులు ఫిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డికి శనివారం అందాయి. 2022 మే 01న స్వాతంత్ర్య బుగ్గారం చుక్క గంగారెడ్డిపై హత్యాయత్నం దాడి జరిగింది. అప్పటి ఎస్సై సందీప్ బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అదే కేసులో ప్రస్తుత ఎస్సై తీగల అశోక్ నిందితులైన ప్రజాప్రతినిధుల పేర్లు, నాయకుల పేర్లు తొలగించి కోర్టునున తప్పుడోవ పట్టించి, కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని సీనియర్ జర్నలిస్ట్ అయిన తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి సెప్టెంబర్ 21న తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే 2022 జూన్ 28న డివిజనల్ పంచాయితీ అధికారిణి కనకదుర్గ, బుగ్గారం గ్రామ పంచాయితీ నిధుల దుర్వినియోగం విషయంలో చేపట్టిన విచారణ సమయంలో బుగ్గారం సర్పంచ్ అనుచరులు, పాలకవర్గం సభ్యులు హంగామా సృష్టించి దాడులు చేసే ప్రయత్నం చేశారని ఎస్సైకి మరో రెండు వేర్వేరు ఫిర్యాదులు చేశారు. ఈ ఫిర్యాదులపై కూడా ఎస్సై తీగల అశోక్ కేసు నమోదు చేయలేదు. జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం కావడంతో చుక్క గంగారెడ్డి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్‌ను ఆశ్రయించారు.




తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ యొక్క చైర్పర్సన్ అయిన జస్టిస్ గండా చంద్రయ్య ఈ మేరకు బాధితుడు చుక్క గంగారెడ్డి ఫిర్యాదును పరిశీలించి పూర్వపరాలు తెలుసుకొని ఎస్సైకి తగు ఆదేశాలతో ఆర్డర్ జారీ చేశారు. అట్టి ఆర్డర్ ప్రతులు ఫిర్యాదుదారుడు చుక్క గంగారెడ్డికి శనివారం అందాయి. 2022 మే 01న బాధితుడిపై జరిగిన హత్యాయత్నం దాడి కేసులో నిందితుల పేర్లు తొలగించకూడదని, బాధితుడు చేసిన మరోరెండు ఫిర్యాదు లపై కూడా తక్షణమే తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని బుగ్గారం ఎస్సైని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ జస్టిస్ గుండా చంద్రయ్య ఆదేశించారు.

# సామాజిక తనిఖీ

## - ఉపాధి హామీ పనులలో అవినీతి జరిగిందని ప్రజా వేదికలో మడక గ్రామస్తుల ఆరోపణ



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామాలలో మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా జరిగిన పనులపై గ్రామాలలో సామాజిక తనిఖీ నిర్వహించగా శనివారం మండల కేంద్రంలో సామాజిక తనిఖీలో భాగంగా ప్రజా వేదిక నిర్వహించారు. పలు గ్రామాల సామాజిక తనిఖీ చేసిన నివేదికను ప్రజా వేదికలో తెలిపారు. ఇందులో మడక ఆరు నెలలకు సుమారు ఒక కోటి పైన రూపాయలు పనులు జరగగా ఇందులో మొక్కల పెంపకం సంరక్షణ కొరకు ట్యాంకర్‌తో నీళ్ళు పోసిన బిల్లులపై అలాగే సదరు పనులలో ఇలాంటి రికార్డు లేక ఫీల్డ్ పైన మొక్కలు, ట్యాంకర్‌తో నీళ్ళు పోసిన ఫోటోలు లేక సుమారు ఆరు లక్షల రూపాయల పేమెంట్ అయిందన్నారు. గ్రామ సర్పంచ్ భర్త అయిన మేడగోని కొమురయ్య ప్రత్యేకమైన జాబ్ కార్డు తీసుకుని 360 రోజుల కూలీ పనిచేసినట్లు 77వేల రూపాయల పేమెంట్ తీసుకున్నారని సామాజిక తనిఖీలో తెలుపగా దీనిపై గ్రామస్తులు మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య ఎంపిటిసి భర్త లక్షల రూపాయల అవినీతి జరిగిందని ఈ డబ్బులపై పూర్తిగా పరిశీలించి అవినీతి అయిన డబ్బులను రికవరీ చేయాలని ప్రజా వేదికలో గ్రామస్తులు కోరారు. నామ్‌సానిపల్లి గ్రామంలో నర్సరీలో మొక్కల పెంపకంపై ఎలాంటి రికార్డు లేక నాలుగు లక్షల 42వేల రూపాయల పేమెంట్ అయ్యిందని ప్రజా వేదికలో తెలిపారు. పలు గ్రామాల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకాదేవి, జడ్‌పిటిసి గంట రాములు యాదవ్, డిఆర్‌డివో శ్రీధర్, విజిలెన్స్ జిల్లా అధికారి కొమురయ్య, అబుడ్స్ మెన్ శ్రీకాంత్, ఏపిడి సత్యనారాయణ, ఎంపిడివో సత్తయ్య, ఎస్ఆర్పీ కొమురయ్య, ఏపివో కొమురయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ల రాజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# నకిలీ సర్టిఫికేట్లకై సోదాలు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** ఫేక్ సర్టిఫికేట్ కేసులో జగిత్యాల పట్టణంలోని నల్గొండ పోలీసుల సోదాలు నిర్వహించారు. పట్టణంలోని స్టూడెంట్ అకాడమీ ఎడ్యుకేషన్ సొసైటీలో తనిఖీలు నిర్వహించగా పలు యూనివర్సిటీలకు సంబంధించిన పత్రాలు, మరికొన్ని సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నారు. స్టూడెంట్ అకాడమీ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాహకుడు ఖలీల్‌ను అదుపులోకి తీసుకుని నల్గొండకు తరలించినట్లు సమాచారం.

# పలు కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి మండల అధ్యక్షుడు వరుణ్

**సారంగాపూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి, గణేశపల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాణోత్ వంశీ, గుండుగుల రాజేశ్ వారి కుటుంబాలని పరామర్శించి వారికి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు బద్దెల గంగరాజం, మండల యువ మోర్చా అధ్యక్షుడు దీటి వెంకటేష్, మండల యువమోర్చా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, మండల యువమోర్చా కార్యదర్శి సుంకం వేణు, బూత్ అధ్యక్షుడు అల్లెపు చిరంజీవి, గిరిజన మోర్చా నాయకులు అంజి, బాణోత్ శేఖర్, ఇడగొట్టు సంతోష్, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.



# బినామి మీసేవా కేంద్రాలపై చర్యలు తీసుకోండి

**- తాహాసీల్దార్‌కు డిసిసి అధికార ప్రతినిధి వినతి**



మంథని - ప్రభాతవార్త

మంథని మండలంలోని మీసేవా కేంద్రాల్లో బినామి వ్యక్తులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా నడుచుకుంటున్నారని మీసేవా కేంద్రాలపన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ శనివారం తాహాసీల్దార్ బండి ప్రకాశ్‌కు వినతిపత్రం అందించారు. బినామి మీసేవా కే ంద్రాలు నడిపిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ప్రజల వద్దనుండి అధిక ధరలను వసూలు చేస్తున్నారని అదేవిధంగా ప్రభుత్వ కార్యాకలాపాల నిర్వాహణ ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఆప్ లోడింగ్‌తో పాటు పలు ధృవపత్రాల జారీలో అనేక అవకతవకలు జరుగుతు న్నాయని అమ్మకానికి అన్ని దృవపత్రాలు బినామీల కనుసన్నల్లో మంథని మీసేవా కే ంద్రాల్లో నడుస్తున్నాయని ఆయన పేర్కొ న్నారు. మంథని మండలంతో పాటు మున్సిపల్ పరిధిలో 7 మీసేవా కే ంద్రాలు ఉండగా వాటిలో 4 మీసేవాల కేంద్రాలు బినామిల పేరుతో నడుస్తున్నాయన్నారు. లైసెన్సు హక్కులు ఉన్నవారు కాకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా మీసేవా కేంద్రాలను కొనుగోలు చేసి బినామి వ్యక్తులు నిర్వహిస్తు న్నారని దీనితో లీజు దారులు ప్రజల వద్దనుండి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పైరవీలు చేస్తామని పెపి ్ర ధరఖాస్తులు అప్‌లోడ్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో మంథని మున్సి పల్‌లో ఇండ్లు లేకున్నా ఒక విలువైన ప్రభుత్వ స్థలంలో ఇండ్లు ఉన్నట్లుగా సెల్ఫ్‌అసిసె ్మంట్ పేరిట బోగస్ ఇంటిపన్ను రసీదులు సృష్టించిన విషయం తెలిసిందేనని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ లీజు స్థలాలకు కూడ ప్రభుత్వ జివో 58.59కి విరుద్దంగా ప్రభుత్వ స ్థలాలు అంటూ పత్రాలను కొన్ని మీసేవాల కేంద్రాల అప్‌లోడ్ చేయటం జరిగిందన్నారు. ఇప్పటికైన వీటిపైన అధికారులు స ్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా మంథని మండలం మున్సిపల్‌లో కొనసాగుతున్న బినామి మీసేవా కేంద్రాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఉన్నత ప్రమాణాలతో విద్యను బోధించాలి

**-జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ**

కోనరావుపేట,ప్రభాతవార్త:



విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యను బోధించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి ధనాలకోట రాధాకృష్ణ సూచించారు. శనివారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ఉన్నత పాఠశాలతో పాటు ప్రైమరీ పాఠశాలలో జరుగుతున్న బోధన విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రితీలో పాఠాలను బోధించాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే లక్ష్యం పెట్టుకోని ముందుకు సాగాలన్నారు. అప్పుడే సమాజంలో ఉన్నత స్థానంలో నిలుస్తారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సర్కారు బడుల్లో విద్యార్థులు సకల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాలల కంటే నాణ్యమైన విద్యా బోధనను అందిస్తున్నామన్నారు. ఉచితంగా పుస్తకాలు, దుస్తులు, మధ్యహ్నా భోజన వసతి కల్పిస్తున్నామన్నారు. గతంలో కంటే ప్రస్తుతం సర్కారు బడుల్లో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందన్నారు. దీనికి తోడుగా విద్యార్థుల తల్లిదండ్రుల పెట్టుకున్న నమ్మకాన్ని ఉపాధ్యాయులు నిలబెట్టాలన్నారు. అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగితెలుసుకోవడంతో పాటు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట మండల విద్యాధికారి దూస రఘుపతి, ప్రధానోపాధ్యాయులు స్వప్న,పద్మజ ఉన్నారు.

## 2.50 లక్షల ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త



జగిత్యాల పట్టణ 17వ వార్డుకు చెందిన తీరునగరి రమాదేవి బ్రెయిన్ ట్యూమర్‌తో భాద పడుతుండగా వారి ఆరోగ్య పరిస్థితిని స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్‌లో శస్త్ర చికిత్స నిమిత్తం 2.50 లక్షల ఎల్వోసి శనివారం రమాదేవి కుటుంబ సభ్యులకు అందజేసిన జగి త్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆవారీ శివ కేసరి బాబు, నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్ ఆదేశానుసారం జిల్లాలో "స్వచ్ఛ్ భారత్ మిషన్ అర్బన్" కార్యక్రమం

**తడి, పొడిచెత్తను వేరు చేయుటకు అవగాహన కల్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

"స్వచ్ఛ్ భారత్ మిషన్ అర్బన్" కార్యక్రమంలో భాగంగా శనివారం వార్డు నెం.37 టాక్సీల హైస్కూల్,34 శ్రీ చైతన్య హైస్కూల్‌లో,14వ వార్డు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు ఇంటియందు తడిచెత్త,పొడిచెత్త వేరు చేయుటకు




అవగాహన కల్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమవంతు భాధ్యతగా గృహిణిలు ఇంటియందు పురపాలక సంఘ కార్యాలయం నుండి ఇవ్వబడిన ఆకుపచ్చ రంగు డబ్బాలో తడిచెత్త(చెడిపోయిన కూరగాయాలు, కోడి గుడ్డు బుర్రలు,పండ్ల తొక్కలు,వండిన వంటకాలు),నీలం రంగు డబ్బాలో పొడిచెత్త(పేపర్, ప్లాస్టిక్ గ్లాసులు,తర్మాకోల్,రబ్బర్)లను వేరుచేసి అలా వేరుచేసిన తడిపొడి చెత్తను మున్సిపల్ పారిశుద్య వాహనానికి అందించి పర్యావరణానికి హాని కలిగించకుండా సహకరించుటకు కోరినారు.ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ కూతురు పద్మ,మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ బాల యెల్లం,మెప్మా ఎఓ శ్రీనివాస్ గౌడ్,డిఎంసి సునిత, టిఎంసి రజిత,వార్డు ఆఫీసర్ ఎం.రాజశేఖర్, ఎమ్మెఎస్ ఆపరేటర్ చందు,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్లు,పాఠశాలల యాజమాన్యం వీరి వెంట ఉన్నారు.

## వ్యాపారుల శ్రమను దోచుకు తింటున్న ఎమ్మెల్యే దాసరి

**-నిబంధనలకు విరుద్ధంగా పన్నులు వసూలు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



చిరువ్యాపారస్తుల శ్రమను దోచుకుతింటూ వారి నడ్డి విరుస్తూ జీవో 147కు నిబంధనలకు విరుద్ధంగా పన్నులు ఇష్టానుసారం అత్యధికంగా వసూలు చేస్తున్నారని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త రమేష్‌పై కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రేస్ మున్సిపల్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ గతంలో ఇంటిపన్ను 500 ఉంటే ప్రస్తుతం 5వేలు వసూలు చేస్తున్నారని, వ్యాపారస్తుల లైసెన్స్ ఫీజులు సంగిల్ లైన్‌కు మూడురూపాయలు డబుల్‌లైన్‌కు నాలుగు రూపాయలు ఉంటే ప్రభుత్వ జీవోలను తుంగలో తొక్కి మున్సిపల్ తీర్మానం చేసి ప్రజలు, వ్యాపారస్తులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడిపోతుంటే పట్టించికున్న పాపాన పోలేదన్నారు. ఇల్లు నిర్మాణం చేయాలంటే భయపడుతున్నారని, ఎంతోమంది ఇల్లు కట్టలేని పరిస్థితి ఏర్పా డిందన్నారు. ఎమ్మెల్యే అవినీతి పాల్పడుతున్నారని ఆరోపించారు. పూసాల రోడ్డులోని ఇరువైపుల ఇండ్లను కూలగొట్టి ఇంతవరకు రహదారి నిర్మాణాలు చేయకపోవడం శోచనీ యమన్నారు. జడ్పీటీసీ మినుపాల స్వరూపారాణి ప్రకాష్‌రావు, మాజీ సర్పంచ్ అన్నయ్యగౌడ్, సాయిరి మహేందర్, ధన్నాయక్ దామోదర్, ఊట్ల వరప్రసాద్, పన్నాల రాములు, కుమార్‌కిషోర్, కౌన్సిలర్లు గొట్టం లక్ష్మిమల్లయ్య, రాజయ్య, నిషాద్‌రఫీక్, రాజు, సునీత, మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి మండల 37మంది యువకుల రక్తదానం

**పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన**
**ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణం**

చిగురుమామిడి, ప్రభాతవార్త





పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లోని కమిషనరేట్‌లో పోలీస్ కమిషనర్ గారి ఆధ్వర్యంలో శనివారం రోజున నిర్వహించిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించినట్లు చిగురుమామిడి ఎస్సై దాస సుధాకర్ తెలిపారు. వీరి నేతృత్వంలో మండలానికి చెందిన 37మంది యువకులు రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారని వారు తెలిపారు. రక్తదానం చేసిన యువకులను అభినందించిన సీపీ సత్యనారాయణ వారికి రక్తదాన అభినందనల సర్టిఫికేట్‌లు అందజేసి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం, విధి నిర్వహణలో తమ ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించి, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని సీపీ అన్నారు. చిగురుమామిడి మండలం నుండి రక్తదాన శిబిరానికి ఇంత పెద్ద ఎత్తున యువకులు హాజర వడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కరుణాకర్‌రావు, తిమ్మాపూర్ సీఐ శశిధర్‌రెడ్డి, రక్తదానం చేసిన దాతలు మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎండీ ఖాజామొయినొద్దిన్, వివిధ రాజకీయపార్టీల నాయకులు కత్తుల రమేష్, దుడ్డెల లక్ష్మినారాయణ, గుజ్జుల తిరుమల్‌రెడ్డి, కానిగంటి సత్యనారాయణరెడ్డి, పిట్టల శ్రీనివాస్, గంప చంద్రశేఖర్. ఇనుకొండ లింగారెడ్డి, బండారుపల్లి రాజు, కుమార్, పవన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ కృతజ్ఞతలు తెలిపింది.

**19వ సారి రక్తదానం చేసిన ఎస్సైకి సీపీ అభినందనలు**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా 19వ సారి రక్తదానం చేసిన ఎస్సై దాస సుధాకర్‌ను సీపీ సత్యనారాయణ, ఏసీపీ కరుణాకర్‌రావులు ఈ సందర్భంగా అభినందించారు. తాను భవిష్యత్‌లో మరిన్ని సార్లు రక్తదానం చేయటానికి సిద్దంగా ఉన్నట్లు సుధాకర్ తెలిపారు.

## చౌటుప్పల్‌లో జగిత్యాల టిఆర్ఎస్ నాయకుల ప్రచారం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం టిఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారం చేశారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీజిఆర్ దేశాయ్ మాజీ మున్సిపల్ చైర్మన్ జగిత్యాల,మానాల కిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయి బ్రాహ్మణ సంఘం ఐక్యవేదిక,పోతంశెట్టి సతీష్‌రాజు సీనియర్ న్యాయవాది పుల్లూరి సత్యనారాయణ అధ్యక్షులు జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం వారు పాల్గొన్నారు.

# మునుగోడులో ఎమ్మెల్యే వెంట మండల నాయకుల విస్తృత ప్రచారం

నెల్లికుదురు,అక్టోబర్ 23,ప్రభాతవార్త

మునుగోడ ఉప ఎన్నికలో తెరాస అభ్యర్థి గెలుపుకై మహా-బాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు నెల్లికుదురు మండలం నుండి వెళ్ళి ఎమ్మెల్యేతో కలిసి నారాయణపూర్ మండలంలోని వివిద గ్రామాల్లో ఆదివారం ఇంటింటి కి తిరుగుతూ విస్తృత ప్రచారం చేసినట్లు జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మునుగోడులో లక్షల కోట్ల కాంట్రాక్టు కోసం పోయిన బిజేపి అభ్యర్ది కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించి,దాదాపు 18వేల బారీ మేజారీటితో గెలుచి తెరాస జెండా ఎగురడం ఖాయమన్నారు.మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ప్రచార బాద్యత వహిస్తున్న మండలంలో తెరాసకు అత్యధిక ఓట్లు రావడంతో గెలుపులో ఎమ్మెల్యే ప్రచార సేవలు కీలకం కానున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,అర్‌ఎస్‌ఎస్ మండల కోఆర్డీనేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,మండల తెరాస వర్కింగ్‌అధ్యక్షులు యాసం రమేష్,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు భీముడు,డివిజన్ యూత్ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ రెడ్డి,యాదవ సంఘం మండల అధ్యక్షులు బొల్లు లింగమూర్తి,జలక వీరయ్య,బొడ్డుపెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# భవననిర్మాణ కార్మీకుల కరపత్రం ఆవిష్కరణ

నెల్లికుదురు,అక్టోబర్ 23,ప్రభాతవార్త

మండల కేంద్రంలో భవననిరా ్మణ కార్మీకుల ప్రథమ రాష్టమహాసభకు పోస్టర్‌ను యూనియన్ నాయకలు మురలజ,పరుశరాములు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ ప్రగతిశీల భవననిర్మాణ,ఇతర నిర్మాణ రంగాల రాష్ట్ర మహాసభను నవంబర్ 7న నారాయణపేట జిల్లా మక్తల్‌లో నిర్వహించతలపెట్టామన్నారు .కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు భవననిర్మాణ కార్మీకులకు ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించి కార్మీకుల రెక్కల కష్టాన్ని దక్కకుండా చేస్తున్నారని విమర్శి ంచారు.ప్రమాధంలో మృతిచెందిన కార్మీకుడుకి రూ.10లక్షలు, గాయపడ్డ కారీ ్మకుడికి రూ.2లక్షలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలని పలుడి మాండ్లతో మహాసభ చేపట్టామని,ఈ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐలయ్య,వెంకన్న,రాము తదితరులు పాల్గొన్నారు.



# జనాభాలో బిసిల వాటా ఎంత..?

## ప్రారంభమైన కోటి ఉత్తరాల ఉద్యమం

తొర్రూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త

జనాభా లెక్కల ప్రకారం బిసిల వాటా ఎంతో ప్రభుత్వాలు చెప్పాలని బిసి సంక్షేమ సంఘం, ప్రముఖ సామాజికవేత్త డా॥ పరికిపండ్ల అశోక్ అన్నారు. ఆదివారం డివిజన్ కే ంద్రంలో బిసి సంఘ నాయకులు గడ్డం ఈశ్వర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు, స్థానికులచే ప్రధానమంత్రికి ఉత్తరాలు వ్రాయించి పోస్టు డబ్బాలో వేయించడం జరిగిందని బిసిల లెక్క తేలితేనే రాజ్యాంగ పరంగా రావాల్సి న హక్కులు సక్రమంగా అందుతాయని అందుకే సామాజిక బాధ్యతగా ఉద్యమ రూపంలో ఉత్తరాల ఉద్యమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. బిసిలు రాజకీయ పార్టీలకతీతంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకన్న, ప్రధాన కార్యదర్శి అల్వాల రామకృష్ణ, మండలాధ్యక్షులు చిట్యాల శంకర్, నాయకులు నారాయణ, పురుషోత్తం, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలు కుటుంబానికి బియ్యం అందచేత

నెల్లికుదురు,అక్టోబర్ 23,ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన తాళ్ళ సుష్మ కుటుంబ సభ్యులకు ఆదివారం ఎన్‌జిఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50కిలోల బియ్యాన్ని అందచేసినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...గ్రామంలో అనేక మృతిచెందిన కుటుంబాలకు ఇదే విదంగా బియ్యం అందచేయడం అనావాయితీగా వస్తుందని,ఈక్రమంలో మృతురాలు సుష్మకుటుంబానికి బియ్యాన్ని అందచేయడంతోపాటు ముందు ్ముందు కుటుంబానికి ఫౌండేషన్ ఎల్లవేళల సహకరిస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తాళ్ళ మహిపాల్‌రెడ్డి, కన్వీనర్ ఉమేష్,ప్రవీణ్,ఎన్జిఎఫ్ సభ్యులు సుమన్,ఆజీమ్,అఖిల్,శరత్,యాకేష్,చారీతోపాటు మృతురాలు కుటుంబ



# ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవాలి

తొర్రూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త

సమాజంలో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడం మనందరి బాధ్యత అని బాలాజీ,సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు నరుకుటి సంతోష్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ పేద బుడిగ సామాజిక వర్గానికి చెందిన తూర్పాటి శివ మృతి చెందగా అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులకు ఆర్థికసాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి గూటం నర్సి ంహ, తదితరులు పాల్గొన్నారు.



# గౌడ సొసైటీ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

చిన్నగూడూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త

కల్లుగీత కార్మిక గౌడ సొసైటీ గ్రామ కమిటీ సంఘాన్ని ఆదివారం మండలంలోని జయ్యారం గ్రామంలో ఎన్నికలు నిర్వహించగా అందులో గ్రామానికి చెందిన గునిగంటి వెంకన్న గ్రామ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో గౌడ కులస్థుల సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారంతో తనవంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన గూదె వీరన్న (డాన్)తో పాటు మిగతా సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు



# పశువులకు లంపి వ్యాధి నిర్మూలనకు టీకాలు

దంతాలపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త

పశువులకు తప్పనిసరిగా ల్యాప్ వ్యాధి నిర్మూలనకు రైతులు టీకాలు



వేయించాలని ఎంపీపి ఓలాద్రి ఉమ అన్నారు. ఆదివారం మండలంలోని రామానుజపురం గ్రామంలో పశు సంవర్ధక శాఖ వైద్యులు ప్రత్యేక క్యాంపును నిర్వహించి గ్రామంలోని పశువులకు టీకాలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగ అన్ని గ్రామాలలో, తండాలలో రైతులు తమ పశువులకు వ్యాధులు సోకకుండా టీకాలు వేయించుకోవాలని దీంతో పశువులు ఎంతో ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి వినోద్ కుమార్, మధు, సర్పంచ్ యాకయ్య, ఉపసర్పంచ్ ఉప్పలయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాన్ని పరామర్శించిన రామచంద్రయ్య

పెద్దవంగర,అక్టోబర్ 23,ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ తండ్రి మేకల వెంకటయ్య ఇటివల అనారోగ్యంతో మరణించగా ఆయన చిత్రపటానికి మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామ చంద్రయ్య శర్మ పూలమాలతో నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ అండగా ఉటుందన్నారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ సహాకారంతో అన్ని విధాలుగా అదుకుంటామని భరోసానిచ్చారు.ఆయన వెంట నాయకులు నిమ్మల శ్రీనివాస్,భద్రయ్య చారి తదితరులు ఉన్నారు.

# రేషన్‌బియ్యం పట్టివేత

రఘునాథపల్లి, అక్టోబరు 23, ప్రభాతవార్త:

రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం గ్రామ శివారులోని చెట్లపొదల్లో 50క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం డంప్ చేయగా స్థానిక ఎస్ఐ వీరేందర్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. ఆదివారం పోలీసులకు అందిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి చూడగా 50క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతోపాటు ఒక వ్యక్తి ఉండగా అతడిని అదుపులోకి తీసుకుని పీడీఎస్ బియ్యంను, నిందితుడైన కెతావత్ గణేష్(సోమయ్యకుంట తండా)అను వ్యక్తిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకవచ్చి అతనిపై, అతని వద్దనుంచి కొంటున్నటువంటి మాలోతు చిన్న నాయక్‌ల ఇద్దరిపై కేసునమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ శివారులో వీణవంక - కరీంనగర్ ప్రధాన రహదారి పక్కన అదే గ్రామానికి చెందిన గట్టు సమ్మయ్య గౌడ్ తన స్వంత వ్యయంతో హోటల్‌ను ఏర్పాటు చేయగా ఆదివారం దీనిని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.... మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు సౌలభ్యంగా ఉందని, అన్ని రకాల వంటకాలతో ఏర్పాటు చేసిన హోటల్ యజమానిని అభినందించారు.

# ఘనంగా ఎస్.ఆర్. శంకరన్, కొమురం భీమ్ జయంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త: పట్టణంలోని గాంధీ చౌరస్తాలో శనివారం గురుకుల పాఠశాల వ్యవస్థాపకులు ఐఏఎస్ ఎస్.ఆర్.శంకరన్, ఆదివాసి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొమురం భీమ్ జయంతి వేడుకలు దళిత రత్న అవార్డు గ్రహీత, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 1984లో ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించాక దళిత ఆదివాసి అభ్యున్నతికి బాటలు వేసే అత్యంత సాహోసోపేతమైన నిర్ణయాలు ఎన్నో చేసిన ఎస్ఆర్ శంకరన్ ఒక్క సంవత్సరంలోనే దాదాపు 120 ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేసిన ఐఏఎస్ అధికారుల చరిత్రలో అరుదైన సందర్భంగా మిగిలిపోయారు. అలాగే దివంగత సిఎం ఎన్టిఆర్ హయంలో సుమారు 50 నుంచి 60 గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేసి నిరుపేద బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అదే విధంగా ఆదివాసి ముద్దుబిడ్డ స్వర్గీయులు కొమురం భీమ్ జల్ జంగల్, జమీన్ నినాదంపై పోరాటం చేసి అసువులు బాసారని అన్నారు. అదే విధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కేసీఆర్ చిన్న జిల్లాలతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన పేరుతో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాగా ఏర్పాటు చేయడాన్ని హర్షనీయమని తెలుపుతూ సిఎం కేసీఆర్కు అంబాల ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ కోడిగుటి మొగిలయ్య, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, నోముల కేశవరెడ్డి, జేడి మల్లేష్, అంబాల రాజయ్య, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు అంబాల రాజు, యువ నాయకులు బండారి ప్రశాంత్, మార్క స్వరాజ్ మహమ్మద్ బషీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## న్యూ మిలీనియం ప్లే స్కూల్లో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన

జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం ప్లే స్కూల్లో ప్రముఖ పిల్లల డాక్టర్ కట్టంగూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు పరిశుభ్రత ఆరోగ్యం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూ మిలీనియం ప్లే స్కూల్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆరోగ్యం జాగ్రత్తలు అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ....పిల్లలు ఎక్కువగా చల్లని నీళ్లు త్రాగకూడదని ప్రతి గంటకోసారి చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఏర్పడితే భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, వెంటనే వైద్యులను సంప్రదించి వారి సూచనలను పాటించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా మన నివాస ప్రాంతాలలో ఎలాంటి మురుగు నీరు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలకు సూచించారు. ఇంటి పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా ఎప్పటికప్పుడు పాటించాలని అప్పుడే ఆరోగ్యవంతమైన జీవితం గడుపుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం డాక్టర్ దేవేందర్ రెడ్డిని న్యూ మిలీనియం ప్లే స్కూల్ చైర్మన్ తిరుపతి రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి, టీచర్స్, లావణ్య, శారద, మమత, కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.




## పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం కావాలి

### -- తడి, పొడి చెత్తపై అవగాహన
### -- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త: ఇంటి పరసరాల పరిశుభ్రతే ప్రజల లక్ష్యం కావాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ సర్వేక్షన్ లో భాగంగా 7, 15వ వార్డులలో తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ... మహిళలు తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని, అలాగే మీ కుటుంబాలు అనారోగ్యానికి గురి కాకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం ప్రతి ఇంటికి పండ్ల మొక్కలు, పూల మొక్కలు పంపిణీ చేసి స్థానిక కస్తూర్బా విద్యోదయ పాఠశాలలో పిల్లలకు మంచిగ చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అలాగే మీరు కూడా తల్లిదండ్రులకు పరిశుభ్రత గురించి, అనారోగ్యానికి గురికాకుండా ఇంటిలో, ఇంటి ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తల్లిదండ్రులకు తెలుపాలని పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, కౌన్సిలర్లు పొనగంటి సారంగం, పాతకాల రమేష్, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పాడి రైతుల ఎదుగుదలే ప్రభుత్వ లక్ష్యం

శంకరపట్నం, ప్రభాత వార్త: తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కేసీఆర్ పాడి రైతులు ఆర్థిక ఎదుగుదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని శంకరపట్నం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు చింతలపల్లి గ్రామ సర్పంచ్ పల్లె సంజీవ రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో మొలంగూర్ పశు వైద్య అధికారి మాధవ రావు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సంజీవ రెడ్డి ముఖ్య అతిథి హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం, సిఎం కేసీఆర్ పాడి రైతుల కోసం పాడి పశువుల అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశ పెట్టి, మహిళా సంఘాల ద్వారా పాడి రైతులకు రుణాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు పాడి రైతులు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి మాధవ రావు, సిబ్బంది ఆరిఫ్, అమీర్ ఖాన్, అనిల్, గోపాల మిత్రులు మొండయ్య, సాయి, పశు మిత్ర అనూష, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి భీమా చెక్కు అందజేత

శంకరపట్నం, ప్రభాత వార్త: మండలంలోని తాడికల్ గ్రామంలో శనివారం శ్రీ వెంకటేశ్వర పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి భీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంఘం అధ్యక్షులు నరహరి రాజిరెడ్డి హజరై ఇటీవల మృతి చెందిన రావుల శ్రీకాంత్ కుటుంబానికి సామూహిక జీవిత భీమా పథకం కింద మృతుని కుటుంబానికి రూ. 50వేలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జనగాం అనిల్ కుమార్, సభ్యులు కచ్చకాయల సంపత్, ఆడపిల్లలు బత్తిని శ్రీనివాస్ గౌడ్, చామంతుల కుమారస్వామి, పూదరి మొగిలయ్య, బొమ్మదేని చంద్రమౌళి, ఆరెపల్లి ఓదెలు, ఉప్పరి సంపత్, ఎండి. సాహెబ్ ఆలీ, ఘనకులు కొరిమి సారయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

శంకరపట్నం, ప్రభాత వార్త: శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని గుడాటి పల్లెలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయుష్మ మొలంగూర్ వైద్యశాల అధికారి సంధ్యారాణి మాట్లాడుతూ... ఆయుష్ రీజనల్ డైరెక్టర్ బి. రవి నాయక్ ఆదేశం మేరకు శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో గల ఆయుష్ వైద్య శాల ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ పరిధిలోని గులాటి పల్లెలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరాన్ని నిర్వహించి గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆయుష్ మందులను అందజేసినట్లు వైద్య అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యశాల సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి జిల్లా అధ్యక్షుడిని పరామర్శించిన కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావు

వేములవాడ, ప్రభాతవార్త : మాతృ వియోగంతో ఉన్న బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణను కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావు, టిపిఎసిసి మెంబర్ చంద్రశేఖర్రావు, జడ్పీ చైర్పర్సన్ అరుణ రాఘవరెడ్డి శనివారం పరామర్శించారు. ప్రతాప రామకృష్ణ మాతృమూర్తి చిత్రపటానికి నివాళులు అర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# వెలుగులకు వేళాయే...

☆ నేడు దిపావళి ☆ ఆకర్శనీయ డిజైన్‌లతో ప్రమిదలు
☆ వెలసిన టపాసుల దుకాణాలు ☆ కాగజ్‌నగర్‌లో ప్రమిదలు, బాణసంచా అమ్మకాల హడావుడి





కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

చీకరటిని పారద్రోలుతూ వెలుగులు నింపే పండగే దీపావళి. విజయానికి ప్రతీకగా ఆశ్వయుజ అమావాస్య రోజున ఈ పండుగను జరుపుకుంటాం. ఈ మేరకు సోమవారం దీపావళిని జరుపుకునేందుకు కాగజ్‌నగర్ మండల, పట్టణ ప్రజలు సిద్ధమయ్యారు. ఇంటింటా దీపాల వెలుగులతో సందడి నెలకొననుంది. అలాగే చిన్నాపెద్ద తేడా లేకుండా బాణసంచా కాల్చేందుకు సిద్ధమవుతున్నారు.

## మహాలక్ష్మిపూజ...

దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగానే కాకుండా మనో వికాసం, ఆనందం, సజ్జనత్వం,సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు. మహిళలంతా సంధ్యా సమయంలో మట్టి ప్రమిదల్లో దీపాలు వెలిగిస్తారు. అలాగే ఈ రోజున మహాలక్ష్మి పూజ జరుపుకోవడం ఆనవాయితిగా వస్తోంది.

## వెలుగులతో నిండనున్న దీపావళి..

దీపావళి వంచ్చిందంటే చాలు.. ప్రజలు మన్స ఉల్లో ఆశలు దీపాల వెలుగుతూనే ఉంటాయి. ఇళ్ల ముందు దీపాలతో అలంకరించటం మన సాంప్రదాయం.. సాంకేతికంగా ఎంతగా అభివృద్ధి చెందినా.. ఎన్ని రకాల ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలు అందుబాటులో ఉన్నా... సాంప్రదాయంగా వస్తున్న ్రమిదలను వెలగించి ఇళ్లను దీపావళికి ముందురోజు నుండి నెల పాటు అందంగా అలంకరిస్తుంటారు. ఇంటింటా దీపావళి వెలుగులు వరజిమ్మేందుకు కాగజ్‌నగర్ మార్కెట్‌కు ఆకర్షణీమైన డిజైన్‌లతో ప్రమిదలు వచ్చాయి. దీపావళితో పాటు కార్తీక మాసం కూడా ఉండడంతో పూజలకు ప్రమిదలను ఎక్కువగా వినిగిస్తుంటారు.

## విభిన్న రీతుల్లో ప్రమిదలు...

సోమవారం దీపావళి పర్వదినం కావడంతో ప్రమిదల అమ్మకాలు జోరుగా సాగాయి. పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో సైకిళ్ల, బుట్టలతో పెట్టుకుని వీధుల్లో తిరుగుతూ ప్రమిదలను విక్రయించారు. మట్టి ప్రమిదలను సాంప్రదాయంగా వినియోగించే వారు ప్రస్తుతం మార్కెట్‌లో పింగళి ప్రమిదలు కూడా వివిధ ఆకృతులలో ఆకర్షణీయంగా కన్పించాయి.





అమ్మకానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ లైట్లు, దీపావళి పండుగ సందర్భంగా మార్కెట్‌లో ప్రజలతో సందడి

## ఈస్‌గాం పోలీసుల ఆధ్వర్యంలో క్రీడాకారులకు వాలీబాల్ కిట్ల అందజేత

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని కడంబ గ్రామంలో ఆదివారం ఈస్‌గాం పోలీసుల ఆధ్వర్యంలో క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు హాజరై పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా గన్నారం రెసిడెన్సియల్ కళాశాలలో ఎస్‌ఏ రైటింగ్ పరీక్ష నిర్వహించగా అందులో గెలుపొందిన విద్యార్థులు శ్రీవర్ధన్, వర్ష, హరికృష్ణ, స్వీటీలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ పోలీసుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మారుమూల గ్రామాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వాలీబాల్ కిట్లు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్‌గాం ఎస్‌ఐ జగదీష్, ఏఎస్‌ఐ హిరమన్, సిబ్బంది పోచయ్య, సయ్యద్ నయీమ్‌లు పాల్గొన్నారు.



## కుమ్మరి కళాకారులను అభినందించిన పాల్వాయి హరీష్‌బాబు



కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి గ్రామంలో తరతరాలుగా మట్టి ప్రమిదలు, కళాకృతులను సృష్టించి జీవనం సాగిస్తున్న కుమ్మరి కళాకారులను అభినందించి వారి నుండి మట్టి ప్రమిదలు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా శాలివాహన (కుమ్మరి) చిన్న పేద కళాకారులను ఆదుకోవడానికి వారి నుండి వస్తువులను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట సర్పంచ్ దోతుల శ్రీనివాస్, గురిజాల మొండి, డోంగ్రి కార్తిక్, గుండా రాజు, శ్రీకాంత్, జాడి శ్రీను, తదితరులు ఉన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్
వార్త





## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**- తిర్యాని ఎస్సై సిహెచ్ రమేష్**

తిర్యాని,ప్రభాతవార్త

క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యమవుతుందని తిర్యాని ఎస్సై చుంచు రమేష్ పేర్కొన్నారు.ఆదివారం తిర్యానిలోని చింతపల్లి సమీపంలో గల క్రీడామైదానాన్ని పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా చదును చేయించారు.ఈ సందర్బంగా ఎస్సై చుంచు రమేష్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.పోలీసు ఉద్యోగాలకోసం సిద్ధమయ్యే అభ్యర్థులు ప్రతిరోజు ఈ క్రీడామైదానంలో సాధన చేసి ఉద్యోగాలను సంపాదించి మండలానికి మంచిపేరు తీసుకుని రావాలని ఆయన కోరారు.అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,పోలీసు ఉద్యోగాలకు సిద్ధమయ్యే అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో విద్యార్థి మృతి

జైనూర్,ప్రభాతవార్త



మండలంలోని జంగాం భీంజిగూడ గ్రామానికి చెందిన మరప సంతోష్ (18) అను డిగ్రీ విద్యార్థి పాముకాటుతో మృతిచెందాడు. ఎస్ఐ మధుకర్ తెలిపిన వివరాల ప్రకారం... సంతోష్ డిగ్రీ చదువుతున్నాడు. ఈనెల 18న పంట చేనులో పనుల కోసం వెళ్లగా అక్కడ పాము కాటేంది. విషయం గమనించిన కుటింబీకులు చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. తండ్రి సూర్యభాన్ పిర్యాదు మరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దండారి ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు

జైనూర్,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే దండి ఉత్సవాలకు ప్రభుత్వ పరంగా ప్రత్యేక గుర్తింపు లభించిందని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. ఆదివారం రాఘపూర్‌లో నిర్వహించిన దండారి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసుల ఆచార వ్యవహారాలకు, సంస్కృతి, సంప్రదాయాలకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఎనలేని గుర్తింపు నిస్తుందని తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా దండారి ఉత్సవాలకు నిధులు కేటాయించారన్నారు. ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన దండారి బృందానికి రూ. 10 వేల చెక్కును అందజేశారు. ఏత్మసుర్ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి జడ్పిటిసి కోవ అరుణ, ఎంపిపి తోడసం భాగ్యలక్ష్మిలతో కలిసి రెలారెలా పాటపై నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, మార్కెట్ కమిటి చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, సహకార సంఘం చైర్మన్‌లు కొడప హనున్నపటేల్, శివాజి, నాయకులు జాడి రవీందర్, తొడసం ధర్మరావు, తదితరులు ఉన్నారు.



# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**లోకేశ్వరం, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగుల సమస్యలను పరిష్కరించి తగిన న్యాయం చేయాలని తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులు పి.నరసింహ స్వామి అన్నారు. మండల కేంద్రమైన లోకేశ్వరం గ్రామానికి చెందిన వికలాంగుల జిల్లా అధ్యక్షుడు నరసింహస్వామి ఆయా మండలాల వికలాంగులతో కలిసి ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరసింహస్వామి మాట్లాడుతూ.. వికలాంగులకు దళితబంధు లాగే వికలాంగుల బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు. 2016 చట్టం వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, డిగ్రీ ఆపైన చదివిన నిరుద్యోగులకు 5000 రూపాయల నిరుద్యోగ జీవన భృతి అందజేయాలని కోరారు. అలాగే వికలాంగులకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కట్టివ్వాలని, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. సదరం క్యాంపులో అర్హులైన వికలాంగులకు మాత్రమే సర్టిఫికెట్లు అందించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. స్వయం ఉపాధి పథకాల్లో వికలాంగులకు ఐదు లక్షల వరకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. వికలాంగులను పెళ్లి చేసుకుంటే వివాహ ప్రోత్సాహం కింద రెండు లక్షలు అందివ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగంలో కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులకు వికలాంగులను మాత్రమే కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యకర్త ధర్మపురి, జిల్లా కోశాధికారి సాయవ్వ, సభ్యులు ఎం.సుధాకర్, కైరుద్దిన్, పోతరాజు, లక్ష్మణ్, లోకేందర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.





## వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలని వినతి

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కేంద్రంలోనఇ ఎన్టీఆర్ మినీస్టేడియంలో వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటుచేయాలని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. వాకింగ్ ట్రాక్ లేకపోవడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో మినీ స్టేడియంలో వాకింగ్ చేయడానికి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. మినీ స్టేడియంలోకి వాహనాలను రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితఓ ఫోన్‌లో మాట్లాడి వాకింగ్ ట్రాక్ ఏర్పాటుపై చర్చించారు. త్వరలోనే ఏర్పాటుచేస్తామని హామీనిచ్చారు. ఇందులో మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ శ్రీకాంత్ యాదవ్, నారాయణరెడ్డి, కృష్ణ, భూపేష్, దీపక్, పోశెట్టి, శ్రీహరి, మల్లేష్, తేజెంద్రసింగ్, మతిన్ తదితరులు ఉన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

పదవ తరగతి 1995-96 బ్యాచ్ విద్యాసంవత్సరంలో సోన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం రోజు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులేనని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ బ్యాచ్ విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో స్థిరపడిన వారు ఒకేచోట కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి మరుపురాని మధురమైన సంఘటనలు గుర్తుకుతెచ్చుకుని సంతోషంగా గడిపారు. పాఠశాలలో బోధించిన ఉపాధ్యాయులను వారు ఘనంగా సన్మానించారు. అనంతరం వీరితో విద్యను అభ్యసించిన మిత్రుల మృతికి సంతాపం తెలిపారు. పూర్వ విద్యార్థులు పాఠశాలకు కుర్చీలు విరాళంగా అంజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకేచోట కలుసుకున్న దృశ్యం

## దళితులపై దాడిని ఖండిస్తున్నాం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా మందపల్లి గ్రామంలో దళితులపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బురం అభినవ్ అన్నారు. దళితులపై జరిగిన దాడిని ఖండిస్తూ ఆదివారం రోజు పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దళితులపై దాడిని ఖండిస్తూ అంబేద్కర్ కుమార్ దళితుల పక్షాన నిలబడి సంఘీభావం తెలిపినందుకు కడెం, ఖానాపూర్ మండలం బిజెపి నాయకులు వారి మాటలను వక్రీకరిస్తూ ఎస్బీ ఐ బ్యాంకులో, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. అంబేద్కర్ కుమార్‌పై అనవసరమైన ఫిర్యాదులు చేస్తే రాష్ట్రస్థాయిలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బాణావత్ గోవింద్ నాయక్, ఖానాపూర్ మండల అధ్యక్షుడు అశోక్, జిల్లా కన్వీనర్ బొమ్మెన రాజ్‌కుమార్, మందపల్లి గ్రామ పెద్దలు ముత్యం, రాజేశ్వర్, శేఖర్,శ్రావణ్, చిన్నారెడ్డి, శ్రీనివాస్, కిరణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం

### - మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

నిర్మల్ పట్టణంలోని 34వ వార్డు ప్రియదర్శినినగర్‌లో నెలకొని ఉన్న సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తామనిమున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. ఆదివారం రోజు మురికినీటి నాళాలు, రోడ్డు సమస్యలపై మున్సిపల్ చైర్మెన్ పట్టణంలోని 34వ వార్డు ప్రియదర్శినగర్ ప్రాంతంలో పర్యటించారు. మున్సిపల్ చైర్మెన్‌తో కలిసి స్థానిక కౌన్సిలర్ ఎర్రవోతు నవనీత సురేంధర్ మురికి నీటి నాళాలు, రోడ్డు సమస్య ఉన్న ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కృషి, సహకారంతో రానున్న రెండు మాసాల్లో వార్డులో ఉన్న సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, కౌన్సిలర్ తౌహిద్ ఉద్దీన్ రఫ్పు, అభివృద్ధి కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త



## చేపల మార్కెట్ భవనాన్ని పరిశీలించిన మంత్రి అల్లోల

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ కాలనీ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత చేపల మార్కెట్ భవనాన్ని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొనుగోలుదారులు, విక్రయదారులకఉ సౌకర్యవంతంగా ఉండేలా అన్ని సదుపాయాలతో చేపల మార్కెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే సమీకృత భవనాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.



## రెండు లారీలు ఢీ.... డ్రైవర్‌కు స్వల్ప

**ముథోల్,ప్రభాతవార్త**

తానూర్ మండలంలోని బోసి గ్రామ ఎక్స్‌రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం... ఒకే యజమానికి చెందిన రెండు లారీలు భైంసా వైపు నుండి నాందేడ్‌కు వెళ్తున్న క్రమంలో ఓలారీని.. వెనకనుండి వస్తున్న మరోలారీ ఢీ కొట్టింది. వెనక లారీలో ఉన్న డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన వ్యక్తి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మోహన్‌రావు పటేల్

**ముథోల్,ప్రభాతవార్త**

తానూర్ మండలంలోని హంగిర్గా గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధుడు సూర్యవంశీ పుండలిక్ పటేల్ సతీమణి సూర్య వంశీ చంద్రబాయి.. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న ముథోల్ నియోజకవర్గ బీజేపి నాయకులు బోస్లే మోహన్‌రావు పటేల్ వారి కుటుంబ సభ్యులు ఆనంద్‌రావు, గోవిందద్‌రావులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. వారి వెంట నాయకులు కాసరి రామకృష్ణ, శేషారావు, తదితరులు ఉన్నారు.



మంచిర్యాల వార్త



# అమర వీరుల త్యాగాలు మరువలేనివి

### - మెగా రక్తదాన శిబిరంలో ఎస్పి సురేష్‌కుమార్



రక్తదానం చేస్తున్న సీఐ బుద్దె స్వామి



రక్తదాన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి

కౌటాల,ప్రభాతవార్త

రక్తదానం చేయడం అంటే మరొకరి ప్రాణాలు కాపాడడమేనని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మహారక్తదాన శిబిరాన్ని కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఇందులో మొదట కౌటాల సీఐ బుద్దెస్వామి రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ఆపదలో ఉన్నవారికి కాపాడడమే అన్నారు. ప్రతీ ఒక్కరు సేవాగుణం పెంపొందించుకోవాలని అన్నారు. శనివారం నిర్వహించిన మహారక్తదాన శిబిరంలో కౌటాల, సిర్పూర్, చింతలమానేపల్లి, బెజ్జూర్ మండలాల నుండి మొత్తం 187 మంది రక్తదానం చేశారు. మంచిర్యాలకు చెందిన జీవనధార బ్లడ్‌బ్యాంక్ వారు రక్తాన్ని సేకరించారు. కౌటాల సీఐ బుద్దెస్వామితో పాటు తహసీల్దార్ మునావర్ షరీఫ్, ఎంఆర్ఐ దేవేందర్, ధర్ని ఆపరేట్ అహ్మద్‌ఖాన్, ఆయా మండలాల యువకులు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి పండ్లు, పండ్ల రసం, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ప్రవీణ్‌కుమార్, విజయ్,వెంకటేష్,రవికుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, యువకులు పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించిన జిల్లా క్రీడాకారులు

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర స్థాయి ఆశ్రమ పాఠశాల క్రీడా పోటీల్లో ఆసిఫాబాద్ జోన్ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబర్చి పతకాలు సాధించినట్లు డిటిడిఓ మణేమ్మ, జిల్లా క్రీడల అధికారి మధుసూదన్ పేర్కొన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్తాచాటిని క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా డిటిడిఓ మాట్లాడుతూ ములుగు జిల్లా ఏటూరి నాగారంలో ఈనెల 18 నుండి 20 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆశ్రమ పాఠశాలల క్రీడా పోటీల్లో ఆసిఫాబాద్ జోన్ క్రీడాకారులు సత్తాచాటారని తెలిపారు. అండర్ -17 కబడ్డీలో బాలికల జట్టు తృతీయ స్థానం, అండర్-14 బాలికల ఖోఖోలో తృతీయ స్థానం, అండర్ -14 బాలుర ఖోఖోలో తృతీయ స్థానం, టెక్నికాయిట్‌లో అండర్-17 బాలురు తృతీయ స్థానం సాధించారని తెలిపారు. అదే విధంగా అథ్లెటిక్స్‌లో 19 మంది క్రీడాకారులు వ్యక్తిగత పతకాలు సాధించారని తెలిపారు. అనంతరం పతకాలు సాధించిన క్రీడాకారులను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ ఉద్దవ్, పేటా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, పీడీ మీనారెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు విజయశాంతితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

సిర్పూర్ (టి)లోని కేజీబివి విద్యార్థులకు శనివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం, అత్తు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం ద్వారా విద్యార్థులకు సైబర్ క్రైమ్, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, ఫోక్సో, షీటీమ్స్‌లపై అవగాహ కల్పించారు. విద్యార్థులు సెల్‌ఫోన్స్, ల్యాప్‌టాప్‌లలో ఇంటర్నెట్‌ను విపరీతంగా వినియోగిస్తున్నారని ఇలా వినియోగించే వారు ఎక్కువగా సైబర్ క్రైమ్ బారిన పడుతున్నారని తప్పకుండా వీరందరికి సైబర్ క్రైమ్‌పై అవగాహన ఉండాలని సూచించార.ఉ లాటరీ వచ్చిందని, కూపన్ వచ్చాయని ఆన్‌లైన్‌లో మరే ఇతర విధంగా అయిన సైబర్ నేరగాళ్లు ఎల్లవేళలా మోసం చేస్తు చేస్తు ఉంటారని ప్రస్తుతం సైబర్ క్రైమ్ నేరగాళ్లు అవలంభిస్తున్న పద్దతులను విద్యార్థులు తెలుసుకోవాలని కోరారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే తక్షణమే 1930కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీటీం ఏఎస్ఐ శ్రీనివాస్, కానిస్టేబుల్‌లు రమాదేవి, సునిత, అత్తు పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# అన్ని దానాలకన్న రక్తదానం గొప్పది

### - ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్

జైనూర్,ప్రభాతవార్త

అన్నిదానాల కన్న రక్తదానం గొప్పదని ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో పోలీసుల అమరవీరుల దినోత్సవంలో భాగంగా నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల అమర వీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.అమర వీరులను స్మరించటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పోలీసు శాఖ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎప్పుడు సిద్దంగా ఉంటుందన్నారు. శాంతిభద్రత పరిరణక్షతో పాటు అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది యువకులు, పోలీసులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, మండల ఉఆధ్యాక్షుడు చిర్లె లక్ష్మణ్, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ ఎస్ఃలు మధుకర్, రాజు, మనోహర్, ఆదివాసి మిత్ర వెల్ఫర్ సొసైటి అధ్యక్షుడు ఆడ వెంకటేష్, సన్‌రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడుషేక్ జమిల్, నాయకులు పొలిపెల్లి నరేందర్, మెస్రం మొతిరాం, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, రక్తదాతలు ఉన్నారు.



## ఘనంగా ధన్వంతరి భగవాన్ జయంతి వేడుకలు

*జనగామ టౌన్, అక్టోబరు 23, ప్రభాతవార్త:*



జనగామ జిల్లాకేంద్రంలో నాయీబ్రాహ్మణసంఘం కేంద్ర కార్యాలయంలో నాయిబ్రాహ్మణుల కులదైవం ధన్వంతరి భగవాన్ జయంతి కార్యక్రమం సందర్భంగా ఆదివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ధన్వంతరి భగవాన్ చిత్రపటానికి పూలమాలవేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం నాయిబ్రాహ్మణులు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా నాయిబ్రాహ్మణుల సమక్షంలో ధన్వంతరి వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జిల్లెల్ల గణేష్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్, జనగామ మండల నాయకులు యాదగిరి, భాస్కర్, ఎల్లయ్య, శరత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మారజోడు

*రఘునాథపల్లి, అక్టోబరు 23, ప్రభాతవార్త:*

రఘునాథపల్లి మండలంలోని కోడూరు తెరాస గ్రామపార్టీ అధ్యక్షుడు



గొరిగె అంజయ్య తల్లి మృతిచెందగా ఆమె పార్థీవ దేహానికి ఆదివారం జిల్లా రైతుబంధు సమితి సభ్యులు, మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అదేవిధంగా నిడిగొండ గ్రామానికిచెందిన తూడి యాదగిరి కుమార్తె తూడి సుప్రియ మృతిచెందగా మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారివెంట బీర్రు నర్సింహులు, బీర్రు అనిల్, కొమ్మారెడ్డి రాజిరెడ్డి, బాలనర్సు, మారపాక యాదగిరి, తూడిసమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయుసి మండల కార్యదర్శిగా జనార్ధన్ ఎన్నిక

*గార్ల, అక్టోబర్23 ప్రభాతవార్త:*

ఏఐటియుసి మండల నూతన అద్యక్ష, కార్యదర్శులుగా పచ్చిపాల నాగయ్య, దూపాటి జనార్ధన్,లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం మండల కమిటి తెలిపింది. ఆదివారం మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలో మండల రెండవ మహసభ నిర్వహించగా జిల్లావర్కింగ్ ప్రసిడెంట్ రేషపల్లి నవీన్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతు నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు సిద్దంగా ఉండాలని కోరారు. ఏఐటియుసి కార్మికుల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారంలో అలుపెరగని పోరాటాలు సాగిస్తుందన్నారు. నూతన కమిటిలో అద్యక్ష, కార్యదర్శులతో పాటు 16మందితో కమిటిని ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి జంపాలవెంకన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రావణ్, నాయకులు వెంకన్న, పుల్లయ్య, రాములు, బాలమ్మ, వెంకటేష్, శంకర్, తదితరులున్నారు.

## క్రికెట్‌లో పాకిస్తాన్‌పై భారత్ గెలుపుపై సంబరాలు

*జనగామ కల్చరల్,అక్టోబరు 23, ప్రభాతవార్త:*

టి20 క్రికెట్ మ్యాచ్‌లో విరోచిత బ్యాటింగ్‌తో పాకిస్తాన్‌పై భారత్



గెలుపొందడంపట్ల జనగామ జిల్లాకేంద్రంలోని గుండ్లగడ్డ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం యువకులు సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా యువకులు టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మంతెనమణి, కిరణ్‌కుమార్, చుంచు శ్రీకాంత్, వీరేందర్, రాజు, వినయ్, శివ, దీక్షిత్, మోనేష్; ప్రసాద్, సాయి, రాకేష్, కార్తిక్, రాజు, కౌశిక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- కార్మికులకు ప్రకటించిన మోటార్‌సైకిల్ ఇవ్వాలి**

**- బీఎన్‌కెఎస్ రాష్ట్ర కార్యదర్శి కోటంరాజు**

*జనగామ టౌన్, అక్టోబరు 23, ప్రభాతవార్త:*

జనగామ పట్టణంలోని టీడీపీ ఫంక్షన్‌హాల్‌లో జనగామ జిల్లా రెండవ మహాసభ జరిగింది. ఈసభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ భవన నిర్మాణ కార్మికుల ప్రతీ కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి ఇచ్చిన హామీ మేరకు బైక్‌లను పంపిణీ చేయాలని డిమాండ్‌చేశారు. ఆదివారం జనగామ పట్టణకేంద్రంలోని టీడీపీ ఫంక్షన్‌హాల్‌లో భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా రెండవ మహాసభ జరిగింది. ఈసభకు భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కోటంరాజు పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఇండ్లులేని వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని, సొంత స్థలం ఉంటే కార్మికులందరికి రూ.5లక్షలు ఇంటి ఖర్చులకు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. అలాగే 50సంవత్సరాలు నిండిన కార్మికుల సంక్షేమ బోరునుంచి రూ.5వేలు నెలనెలా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, జిల్లానాయకులు సుంచు విజేందర్, కార్మికసంఘం కార్యదర్శి తాండ్ర ఆనందం, గంగరబోయిన మల్లేశ్‌రాజ్, ఆమరాజు బాబు, యాతంసమ్మయ్య, తుర్కపలి ్ల మల్లేశం, అన్నబోయిన రాజు, రాగల అంజయ్య, మంద సంపత్, పుష్ప, అంజమ్మ, కళ్లెపు కుమార్, నల్లయాగయ్య, తాళ్లపల్లి సైదులు, మంద నరసింహ, మాసారం భిక్షపతి, కొమ్ము మధు, గుర్రం రాజు, ఉత్తపు ఐలయ్య, ఉప్పోజు వెంకటేశ్వర్లు,కందుల సంజీవ, చెరుపెల్లి బాబు, మునిగి అనిల్, ఎడ్లభిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## టీఆర్ఎస్‌పార్టీలో చేరిన యూత్ నాయకులు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*

జనగామ జిల్లాలోని టీఆర్ఎస్‌పార్టీ జిల్లా కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన యూత్‌నాయకులు, కార్యకర్తలు వందమంది జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా సంపత్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై టీఆర్ఎస్‌లో చేరుతున్నామని వారు తెలిపారు. అనంతరం జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తగా టీఆర్ఎస్‌పార్టీలో చేరిన వారికి తగు గౌరవం, గుర్తింపు ఉంటుందన్నారు. టీఆర్ఎస్‌పార్టీ మాత్రమే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తుందని, బీమా సదుపాయం కల్పిస్తుందన్నారు. తాను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. పార్టీలో చేరిన వారిలో శశికుమార్,చంటి,ప్రశాంత్, దిలీప్, సతీష్, ఈశ్వర్, రాకేష్, సుభాష్, భిక్షపతి, గణేష్, అభి, వార్డన్, సునీల్, సుమన్, శ్రీధర్, ప్రసాద్, శంకర్, విజయ్, హరీష్, మధు, అజయ్, సాయికిరణ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, జిల్లాసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, జనగామ మండలపార్టీ అధ్యక్షులు యాదగిరిగౌడ్, టీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ ప్రణీత్‌రెడ్డి,పార్టీ సీనియర్‌నాయకులు నామాల బుచ్చయ్య, బండ యాదగిరిరెడ్డి, పసుల ఏబేల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ బిల్లుల వసూళ్లు వేగవంతం చేయండి

**- ఏడీఈ సత్యనారాయణ**

*జఫర్‌గడ్, అక్టోబరు 23, ప్రభాతవార్త:*

మండలంలో విద్యుత్ వినియోగపు బిల్లుల వసూళ్లు వేగవంతం చేయాలని ఘన్‌పూర్ సబ్‌డివిజన్ ఏడీఈ గద్దం సత్యనారాయణ ఆదేశించారు. సబ్‌డివిజన్ పరిధిలోని జఫర్‌గడ్ మండలంలో మొత్తం విద్యుత్ బకాయిలు ఒక కోటి 18లక్షలు రావాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం అక్టోబర్ నెల నిర్దేశిత లక్ష్యం 41లక్షల 73వేలు వసూళ్లు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 12లక్షల 91వేలు 31శాతం మాత్రమే వసూళ్లు జరిగాయన్నారు. ఇంకా ఈనెల లక్ష్యం 28లక్షల 82వేలు వసూళ్లు చేయాల్సి ఉందని, విద్యుత్ సిబ్బంది కేటాయించిన లక్ష్యాని ్ని త్వరగా పూర్తిచేయాలని కోరారు. వినియోగదారులు కూడా విద్యుత్‌సరఫరా వాడకం చార్జీలు బకాయిలు బాధ్యతతో చెల్లించి విద్యుత్‌సిబ్బందికి సహకరించాలని కోరారు. 101యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే నిరుపేద ఎస్సీ,ఎస్టీవర్గాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు తమతమ కుల ధ్రువీకరణ పత్రాలను సంబంధిత ఏఈ కార్యాలయంలో అందించి ప్రభుత్వం అందించే రాయితీలను పొందాలన్నారు.



## తెలంగాణ రైతుసంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**- అధ్యక్షునిగా రాపర్తి సోమయ్య, కార్యదర్శిగా భూక్యచందునాయక్**

*జనగామ,అక్టోబరు 23, ప్రభాతవార్త:*

తెలంగాణ రైతుసంఘం జనగామ జిల్లా రెండవ మహాసభ జిల్లా కేంద్రంలోని పంతుల బాలయ్యనగర్ (పూసలభవన్)లో నిర్వహించారు. తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మోకు కనకారెడ్డి, మూడ్ శోభన్ సమక్షంలో నూతనంగా తెలంగాణ రైతుసంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా రాపర్తి సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్య చందునాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏడుగురితో జిల్లా కార్యదర్శి వర్గం, 25మందితో జిల్లా కమిటీని ఎను ్నకోవడం జరిగిందని తెలిపారు. అలాగే జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళనలు, పోరాటాలు పెద్దఎత్తున చేయడానికి తీర్మాణాలు చేయడం జరిగిందని వారు తెలిపారు.





# దీపావళి పండుగ విశిష్టత

**గొల్లపల్లి, ప్రభాతవార్త :** హిందువుల పండుగలలో దీపావళి ప్రత్యేకమైంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళిని జరుపుకుంటారనేది పురాణ ప్రాశస్త్యం. ఆశ్వయుజ అమావాస్య రోజునే దీపావళి పండుగ. దీపావళి చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ. ఇంట్లోకి నూతన వెలుగులు తీసుకొచ్చే మహత్తర పండుగ. అందరి ఆరోగ్యం, సంతోషాన్ని కోరుకుంటూ సంబరాలు చేసుకునే పర్వదినం. మతంతో సంబంధం లేకుండా చాలా వరకు అందరూ కలిసి ఆనందోత్సవాలతో దీపావళి జరుపుకుంటారు. ఆశ్వయుజ బహుళ అమావాస్య రోజు ఈ పర్వదినం వస్తుంది. ఈ ఏడాది అక్టోబర్ 24 సోమవారం నాడు జరుపుకోనున్నారు.



**అయితే అసలు ఈ పండుగ విశిష్టత ఏంటీ..?**

రామాయణంలోనూ దీపావళి ప్రస్తావన ఉంది. పురాణ కథనం ప్రకారం భూదేవి, వరహాస్వామికి అసుర సమయంలో జన్మించిన నరకాసురుడు శ్రీహరి చేతిలో చావులేని విధంగా తల్లి చేతిలోనే మరణించేలా వరం పొందుతాడు. వరగర్వంతతో లోకకంటకుడిగా తయారైన నరకుడు ముల్లోకాలను పట్టి పీడించాడు. నరకాసురుడి బాధలు భరించలేని దేవతలు, మునులు, గంధర్వులు శ్రీహరికి తమ గోడు వెళ్లబోసుకుంటారు. వారి మొర ఆలకించిన శ్రీమహావిష్ణువు ద్వాపర యుగంలో కృష్ణుడిగా అవతరించి సత్యభామతో నరకాసురుని సంహరింపజేశాడు. నరకాసుర సంహారంతో అందరూ ఆనందంగా పండుగ చేసుకున్నారు. దీపావళి అంటే దీపాల వరస అని అర్థం. కొన్ని ప్రాంతాల్లో దీపావళిని 5 రోజుల పండుగగా జరుపుకుంటారు. ఆశ్వయుజ బహుళ త్రయోదశితో ప్రారంభమైన దీపావళి వేడుకలు కార్తీక శుద్ధ విదియ భగినీహస్త భోజనం.తో ముగుస్తుంది.

# క్రీడలలో గెలుపు ఓటములు సహజం

**మొదటి పేజీ తరువాయి...**

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**



ఇలాంటి పోటీలు మరెన్నో నిర్వహించాలని, దీనికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బహుమతులు అందజేసిన సిని నటి జీవిత.మండల కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడలను సిని నటిజీవిత దర్శకురాలు, నిర్మాత,ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# ఎల్లాపి కమ్యునిటీ అర్బన్, రూరల్ నూతన కమిటీల ఎంపిక

**కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా ఎల్లాపి కమ్యునిటీ వెల్ఫేర్ సంఘం సమావేశం ఆదివారం రోజున తోట శ్రీపతి రావు అధ్యక్షతన కరీంనగర్‌లో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఎల్లాపి కుల బంధువుల అభిప్రాయం మేరకు కరీంనగర్ అర్బన్, రూరల్, ఉమ్మడి జిల్లా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. ఇందులో కరీంనగర్ జిల్లా అర్బన్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా తోటశ్రీపతి రావు, అధ్యక్షులుగా వీర్ల హన్మంతారావు, ప్రధాన కార్యదర్శి వి గణేష్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆది జలపతి, కోశాధికారి తాటి వేణు, కరీంనగర్ జిల్లా రూరల్ కమిటీ అధ్యక్షులుగా లక్కాకుల మోహన్‌రావు, ప్రదానకార్యదర్శి వొడ్నాల కోటేశ్వర్‌రావు, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల కమిటీ అధ్యక్షులుగా వేల్పుల వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి రామినేని ఫనిరాజారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గొండు శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులు వీర్ల శ్రీనివాస్‌రావు, ఆది శ్రీనివాస్‌రావు, సహాయ కార్యదర్శులు కందునూరి సురేందర్, సల్వాజి శ్రీనివాస్‌రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డా: మాదాను సంజీవరావు తెలిపారు.



# ఓదెల మల్లన్న ఆలయానికి సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాట్లు

**- దాత బాలకిషన్‌కు కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ ఈవో**

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయంకు గతంలో కూడా ఏదో ఒక పని చేస్తున్న దాత రేపాక బాలకిషన్ దేవాలయానికి 4 సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ మాట్లాడుతూ.... ఆలయ అభివృద్ధికి 4 సెంట్రల్ లైటింగ్ సిస్టమ్స్‌కు ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాత రేపాక బాల కిషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. భక్తుల సౌకర్యార్థం 4 సెంట్రల్ లైటింగ్ సిస్టం ఎక్కడ పెడితే బాగుంటుందని పాలకవర్గం నిర్ణయించిందని, సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులను చైర్మన్ ఈవో, పాలకవర్గం సభ్యులు పరిశీలించి పనులు పూర్తి అవుతాయని ఈ సందర్భంగా మేకల మల్లేశం యాదవ్ దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో సదయ్య, దేవాలయ ధర్మకర్తలు



మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, చింతం వెంకటస్వామి, కర్రె కుమారస్వామి, ఆలయ అధికారులు ముద్దసాని కుమారస్వామి, భూమయ్య, పూజారులు, దూపం వీరభద్రయ్య పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త :** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. సెలవుదినం కావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు సత్యనారాయణ వ్రతాలలో పాల్గొని భక్తులు తరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# వల్లాల క్రిష్ణహరికి జాతీయ అవార్డు

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి మాజీ ఎంపిపి వొల్లాల కృష్ణహరి కి జాతీయ స్థాయి సేవా అవార్డు లభించింది. ఈ మేరకు సిరిసిల్లలో నిర్వహించిన జాతీయ స్థాయి మహత్మగాంధీ ఎక్సెలెన్స్ సర్వీస్ అవార్డును అయనకు ప్రదానం చేశారు. మాజీ ఎంపిపి వల్లాల క్రిష్ణహరి గత 20 ఏళ్లుగా అందించిన సామాజిక సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేస్తున్నట్లు అకాడమి తెలిపింది. తనకు ఈ సందర్భంగా క్రిష్ణహరి మాట్లాడుతూ సామాజిక సేవనుగుర్తించి అవార్డును ప్రధానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం సభ్యులు మెతుకు సత్యం గౌరవ అద్యక్షులు వాసాల రమేష్ కోశాదికారి అల్స భద్రయ్య, చొప్పదండి మున్సిపల్ చైర్మెన్ గుర్రం నీరజ భూంరెడ్డి, వైస్ చైర్మెన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, లయన్స్ క్లబ్ కో ఆర్డినేటర్స్ మోర భద్రేశం, కొల్లూరి ఆనందం, వెల్గటూర్ ఎంఇఒ బత్తుల భూమయ్య, చొప్పదండి సింగిల్ విండో చైర్మెన్‌వెల్మ మల్లారెడ్డి, ఆర్నకొండ సింగిల్ విండో చైర్మెన్ మినుపాల తిరుపతిరావు, ఆర్నకొండ సర్పంచ్ దామెర విద్యాసాగర్ రెడ్డి, జనార్దన్, యెన ్నం మునిందర్, మహేశుని మల్లేశ ం, దండెక్రిష్ణ, గ్యాజంగి రాము లు తదితరులు పాల్గోన్నారు.













